teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 02 | సంచిక : 358 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | గురువారం | 11 ఏప్రిల్ 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గంలో బీఆర్ఎస్ సెంటిమెంట్

**మరోసారి సాయన్న కుటుంబానికే బీఆర్ఎస్ టికెట్ ఖరారు**

**దివంగత ఎమ్మెల్యే లాస్య నందిత సోదరి నివేదితకు టికెట్**



హైదరాబాద్, ఏప్రిల్ 10 (తీన్మార్ న్యూస్): సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రధాన పార్టీలు అభ్యర్థులను ప్రకటిస్తున్నాయి. ముందుగా కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థిని ప్రకటించింది. గణేష్

మిగతా 2 లో

# రైతుబంధు పంపిణీలో ఆలస్యం

## పెట్టుబడికై అన్నదాతలకు తప్పని అప్పులు

### 4 నెలలు గడుస్తున్నా పూర్తికాని పంపిణీ

### కోతలు పూర్తికావస్తున్నా అందకపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం

గత కేసీఆర్ ప్రభుత్వం 11 విడతలపాటు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమయానికి రైతుబంధు సాయం అందిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఒక్క విడత అందించేందుకే ఆపసోపాలు పడుతున్నది. డిసెంబర్‌లో మొదలుపెట్టి నాలుగు నెలలు గడుస్తున్నా పంపిణీ ఇంకా సాగుతూనే ఉంది. ఐదెకరాల వరకు రైతుబంధు పంపిణీ పూర్తయినట్టు ప్రభుత్వం చెప్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి.




తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 10 (తీన్మార్ న్యూస్): రెండు, మూడు ఎకరాల రైతులకు కూడా ఇప్పటి వరకు రైతుబంధు అందలేదు. కొత్తగూడేనికి చెందిన మొడియం సీతారాములుకు ఉన్నది రెండెకరాలే అయినా ఇప్పటికీ రైతుబంధు పడలేదు. మూడున్నర ఎకరాల భూమి ఉన్న మిర్యాలగూడకు చెందిన పతంగి వెంకటేశ్వర్లుదీ అదే కథ. వీళ్లిద్దరే కాదు, రాష్ట్రవ్యాప్తంగా ఎంతోమంది రైతులు ఇలాంటి కష్టాలే ఎదుర్కొంటున్నారు. వ్యవసాయశాఖ








# స.హ చట్టం అమలుకు దిక్కెక్కడ

**బోర్డు కనుమరుగు చేసిన వైనం రెవిన్యూ శాఖ అధికారుల తీరుకి దరఖాస్తుదారుల ఇక్కట్లు మండిపడ్డ ఆర్టీఐ సంరక్షణ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల గణేష్**

## స.హ చట్టం నిర్లక్ష్యానికి కేరాఫ్ అడ్రస్ చిట్యాల తహశీల్దార్ కార్యాలయం

నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 10 (తీన్మార్ న్యూస్): జిల్లాలోని ఓ మండల పరిస్థితి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే వేసినట్టు ఉన్నది. పూర్తి వివరాల్లోకి వెళ్లితే సమాచార హక్కు చట్టం- 2005 ప్రకారం ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో స. హ చట్టం అమలులోకి వచ్చిన 120 రోజుల్లోనే కొన్ని నిబంధనల ప్రకారం ఉచిత సమాచారాన్ని, వివరాలను చట్టభద్ధంగా ఏర్పాటు చేయాలి. అలాగే సమాచార బోర్డును కూడా విధిగా ఏర్పాటు చేయాలి. కానీ జిల్లాలోని చిట్యాల మండల తహశీల్దార్ కార్యాలయంలో మాత్రం ఏకంగా సమాచార బోర్డునే



మిగతా 2 లో

## పంటలు ఎండిపోవడానికి కారణం గత బీఆర్ఎస్ ప్రభుత్వమే

### బీఆర్ఎస్ పై మంత్రి కొండా సురేఖ విమర్శలు

మెదక్, ఏప్రిల్ 10 (తీన్మార్ న్యూస్): రైతుల పంటలు ఎండిపోవడానికి కారణం గత బీఆర్ఎస్ ప్రభుత్వమేనని మంత్రి కొండా సురేఖ విమర్శించారు. కాంగ్రెస్ విద్యార్థి విభాగం ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో నిర్వహించిన మెదక్ పార్లమెంట్ స్థాయి ఎన్నికల సన్నాహక సమావేవంలో ఆమె పాల్గొన్నారు. రైతుల పంటలు పండుతున్నాయంటే కారణం గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన నాగార్జునసాగర్



మిగతా 2 లో




## టెట్ దరఖాస్తు గడువు పొడిగింపు

### ఏప్రిల్ 20 వరకు దరఖాస్తులకు అవకాశం

తెలంగాణలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టిఎస్ టెట్ )-2024 దరఖాస్తు గడువును ప్రభుత్వం పొడిగించింది. ముందుగా ప్రకటించిన షెడ్యూలు ప్రకారం. ఏప్రిల్ 10తో గడువు ముగియాల్సి ఉండగా ఏప్రిల్ 20 వరకు దరఖాస్తుకు అవకాశం కల్పించింది.

హైదరాబాద్, ఏప్రిల్ 10 (తీన్మార్ న్యూస్):ఏప్రిల్ 9 సాయంత్రం నాటికి కేవలం టెట్కు 1,93,135 లక్షల దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. ఇందులో పేపర్-1కు 72,771 మంది, పేపర్-2కు 1,20,364 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. గతంతో పోల్చితే దరఖాస్తులు భారీగా తగ్గడంతో ప్రభుత్వం గడువు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. అదేవిధంగా

మిగతా 2 లో

## శ్రీరాముడితో మాకు పంచాయితీ లేదు

**పంచాయితీ అంతా బీజేపీతోనే అంటూ కేటీఆర్ స్పష్టం**

**రాముడి పేరు చెప్పుకుని రాజకీయం చేసే బీజేపీని తరిమేయాలి**

**మల్కాజ్‌గిరిలో ఏర్పాటు చేసిన మీటింగ్‌లో కేటీఆర్ వాఖ్యలు**



తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 10 (తీన్మార్ న్యూస్): శ్రీరాముడు అందరివాడు, ఆ రాముడితో మనకు పంచాయితీ లేదు. పంచాయితీ అంతా బీజేపీతోనే అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ మీటింగ్‌లో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. ఈ పదేండ్లలో ఏం చేశారని బీజేపోళ్లను ప్రశ్నిస్తే జైశ్రీరాం అంటారు. మనకు రాముడితో పంచాయితీ లేదు రాముడికి మొక్కుదాం బీజేపీని

మిగతా 2 లో

## ఏ కోర్టుకు వెళ్లినా కవితకు చుక్కెదురే


**లిక్కర్ కుంభకోణంలో ఓపక్క ఈడీ విచారణ, మరోపక్క సిబిఐ విచారణ**

**సిబిఐ ఇంటరాగేషన్ ని సవాల్ చేసిన కవిత తరుపున న్యాయవాది**

**విచారించాలి అంటే మరో అప్లికేషన్ దాఖలు చేయాలి :జడ్జి**

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 10 (తీన్మార్ న్యూస్): దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో మనీలాండరింగ్ ఆరోపణలతో అరెస్టయ్యి ప్రస్తుతం తీహార్ జైల్లో జ్యుడీషియల్ రిమాండ్ పై ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు కాలం కలిసి రావడం లేదు. ఆమె ఏ కోర్టుకు వెళ్లిన చుక్కెదురే అవుతోంది. ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో ఒకపక్క ఈడీ విచారణ తో

మిగతా 2 లో





## ప్రభుత్వ లాంఛనాలతో డీజీ రాజీవ్‌రతన్ ఐపిఎస్ అంత్యక్రియలు

### అంతిమ సమస్కారాలకు సీఎం రేవంత్‌రెడ్డి, పలువురు మంత్రులు హాజరు

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 10 (తీన్మార్ న్యూస్): గుండెపోటుతో హఠాన్మరణం చెందిన తెలంగాణ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీ రాజీవ్‌రతన్ (రాజీవ్ రతన్ ) అంత్యక్రియలు ముగిశాయి. జూబ్లీహిల్స్‌లోని మహా ప్రస్థానంలో ప్రభుత్వ అధికార లాంఛనాలతో నిర్వహించారు. అంతిమ సమస్కారాలకు సీఎం రేవంత్‌రెడ్డి, పలువురు మంత్రులు హాజరై నివాళులర్పించారు. రాజీవ్ రతన్ కుటుంబసభ్యులను సీఎం ఓదార్చారు. హైదరాబాద్ శివారులోని మహేశ్వరం మండలం తుమ్మలూరులోని

మిగతా 2 లో

# రైతుబంధు పంపిణీలో ఆలస్యం

**మొదటి పేజీ తరువాయి**

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాత్రం 64.75 లక్షలమంది (92.68శాతం) రైతులకు రైతుబంధు జమచేసినట్టు చెప్తున్నారు. గత వానకాలం సీజన్‌లో కేసీఆర్ సర్కారు 68.99 లక్షలమంది రైతులకు రూ. 7,625 కోట్లు ఖాతాల్లో జమచేసింది. అంటే మంత్రి చెప్పిన లెక్క ప్రకారం 64.75 లక్షల మంది పోగా ఇంకా 4.23 లక్షల మందికి మాత్రమే రైతుబంధు అందాల్సి ఉంది. గత వానకాలం లెక్కలనుబట్టి ఐదెకరాలకు పైగా భూమి ఉన్న రైతులు సుమారు 6 లక్షల మంది వరకు ఉన్నారు. ఈ లెక్కన ప్రభుత్వం చెప్పిన ప్రకారం ఐదెకరాల వరకు రైతుబంధు పంపిణీ పూర్తిచేసినప్పటికీ ఇంకా 6 లక్షల మంది రైతులకు పంపిణీ చేయాల్సి ఉంటుంది. కానీ మంత్రి తుమ్మల ప్రకటన ప్రకారం ఇంకా 4.23 లక్షల మందికి మాత్రమే పంపిణీ చేయాలి. అంటే సుమారు 2 లక్షల మంది రైతులకు రైతుబంధు పంపిణీ అందుతుందా.. లేదా.. అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

**మిగిలినవారికి "రైతు" బందేనా?**

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక డిసెంబర్ 9న యాసంగి రైతుబంధు పంపిణీని సీఎం రేవంత్‌రెడ్డి ఆర్భాటంగా ప్రారంభించారు. గత ప్రభుత్వం కన్నా ముందే రైతుబంధు ఇస్తున్నట్టు గొప్పగా చెప్పారు. కానీ, ఇప్పటికీ పంపిణీ పూర్తికాలేదు. సాగుకు ముందు అందాల్సిన రైతుబంధు పెట్టుబడి సాయం కోతలు పూర్తవుతున్నప్పటికీ అందకపోవడంతో పెట్టుబడి కోసం అప్పులు చేయాల్సిన పరిస్థితి నెలకొన్నదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేసీఆర్ హయాంలో సమయానికి పెట్టుబడి అందేదని, ప్రస్తుత పరిస్థితులతో పాతరోజులు గుర్తుకొస్తున్నాయని పేర్కొంటున్నారు.

# పంటలు ఎండిపోవడానికి కారణం గత బీఆర్ఎస్ ప్రభుత్వమే

**మొదటి పేజీ తరువాయి**

సాగర్ ప్రాజెక్టుతోనే అన్నారు. రైతులతో పాటు అన్ని వర్గాల ప్రజలను బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు. గత కేసీఆర్ ప్రభుత్వం వాళ్ల కుటుంబం, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల కోసమే పని చేసిందన్నారు. గత ప్రభుత్వం పాలనలో పూర్తిగా విఫలమైందన్నారు. మరోసారి మోసం చేసేందుకు కేసీఆర్ ప్రజల వద్దకు వస్తున్నారని, ఆయన మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని అమలుచేసి తీరుతుందన్నారు. పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఎలాంటి పనులు చేయలేదని కొండా సురేఖ ఆరోపించారు. ఓవైపు హరీశ్‌రావు, మరోవైపు కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం 6గ్యారంటీలను అమలు చేయలేదని దుష్ప్రచారం చేస్తున్నారని, తమ ప్రభుత్వం 3నెలల కాలంలోనే ఆరె పథకాలను అమలు చేస్తోందన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధును గెలిపించడానికి ప్రతి కార్యకర్త కృషిచేయాలన్నారు. కార్యకర్తలకు తగిన గౌరవం ఇచ్చే పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని కొండా సురేఖ తెలిపారు. బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్‌పై చేసే అసత్య ప్రచారాన్ని తిప్పికొట్టాలని సూచించారు. గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్తలు పని చేయాలన్నారు.

# శ్రీరాముడితో మాకు పంచాయితీ లేదు

**మొదటి పేజీ తరువాయి**

తొక్కుదాం. రాముడు బీజేపీ పార్టీ మనిషి కాదు, ఆయన అందరి మనిషి. ఆయన లోక ప్రియుడు. అలాంటి రాముడితో మనకు తగాదా లేదు. రాముడి పేరు చెప్పుకుని రాజకీయం చేసే బీజేపీని తన్ని తరిమేయాలన్నారు కేటీఆర్. ఈ పదేండ్లు ఏం చేశారని ప్రశ్నిస్తే చెప్పేటందుకు బీజేపీ నేతల వద్ద ఏం లేదు. రైతు రుణమాఫీ విషయంలో ఈటల రాజేందర్ బాధపడుతున్నారట. రూ. పద్నాలుగున్నర లక్షల కోట్ల రుణాలను బడా వ్యాపారులకు మోదీ మాఫీ చేశారు. కానీ రైతులకు సంబంధించి ఒక్క రూపాయి రుణం కూడా మాఫీ చేయలేదు. కరోనా సమయంలో కూలీలు తమ సొంతూర్లకు వెళ్లేందుకు కనీసం ఫ్రీ రైళ్లు పెట్టలేదు మోదీ. కేసీఆర్ మాత్రం 180 రైళ్లు ఫ్రీగా పెట్టి రూ. 500 ఇచ్చి బీహార్, యూపీకి పంపించారు. కానీ మనసు లేని మోదీ ఆ పని చేయలేకపోయారు. ఇవన్నీ మరిచిపోవద్దు. పెద్ద నోట్లు రద్దు చేసి దేశాన్ని ఆగం చేశాడు. పెద్ద పెద్ద సేట్లకు పని చేసే మోదీ మనకు, తెలంగాణకు ఏం పని చేయలేదని కేటీఆర్ ధ్వజమెత్తారు. తెలంగాణపై బీజేపీకి ప్రేమ ఉంటే భద్రాచలం టెంపుల్‌కు ఒక్కరూపాయి అయినా ఇచ్చిండా? అయోధ్య రాముడే రాముడా? భద్రాచలం రాముడు రాముడు కాదా.. ఘట్కేసర్‌లో రామలింగేశ్వర స్వామి టెంపుల్‌కు ఒక్క రూపాయి అయినా కిషన్ రెడ్డి ఇచ్చారా.. ఒక్క రూపాయి కూడా ఇవ్వని బీజేపీకి ఓటు వేద్దామా.. యాదాద్రిని రాజకీయంగా వాడుకోలేదు. దేవుడు దేవుడే ధర్మం ధర్మమే. రాజకీయం రాజకీయమే. ఎవరు మన కోసం పని చేస్తున్నారో ఎవరు దేవుళ్లను అడ్డం పెట్టుకుని బతుకుతున్నారో ప్రజలకు వివరించాలి. నిరుద్యోగం, పేదరికం, ధరల పెరుగుదల, మతోన్మాదానికి కారణమైన బీజేపీని పాతరేయాలి అని కేటీఆర్ పిలుపునిచ్చారు.

# కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గంలో బీఆర్ఎస్ సెంటిమెంట్

**మొదటి పేజీ తరువాయి**

పేరును కాంగ్రెస్ పార్టీ ఖరారు చేసింది. శ్రీ గణేశ్ ఇటీవల బీజేపీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిన సంగతి తెలిసిందే. బీజేపీ తమ అభ్యర్థిని ప్రకటించాల్సి ఉంది. విపక్ష బీఆర్ఎస్ పార్టీ తమ అభ్యర్థి పేరును బుధవారం ఖరారు చేసింది. దివంగత ఎమ్మెల్యే లాస్య నందిత సోదరి గైని నివేదితకు పార్టీ టికెట్ ఇచ్చింది. పార్టీ అధినేత కేసీఆర్ బుధవారం అధికారికంగా వెల్లడించారు. నివేదిత అభ్యర్థిత్వానికి సంబంధించి స్థానిక నేతలు, పార్టీ ముఖ్య నేతలతో కేసీఆర్ చర్చించి నిర్ణయం తీసుకున్నారు. కంటోన్మెంట్ సిట్టింగ్ ఎమ్మెల్యే లాస్య నందిత ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో చనిపోయిన సంగతి తెలిసిందే. ఆమె మృతితో కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గానికి ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. లోక్ సభ ఎన్నికలతోపాటు మే 13వ తేదీన కంటోన్మెంట్ అసెంబ్లీకి ఉప ఎన్నిక జరగనుంది. గత ఏడాది కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న అనారోగ్యంతో చనిపోయారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో అతని పెద్ద కూతురు లాస్య నందితకు బీఆర్ఎస్ పార్టీ టికెట్ ఇచ్చింది. ఆ ఎన్నికల్లో సెంటిమెంట్ వర్కవుట్ అయ్యింది. లాస్య నందిత విజయం సాధించారు. ఆ తర్వాత జరిగిన రోడ్డు ప్రమాదంలో చనిపోయారు. ఉప ఎన్నిక అనివార్యం కావడంతో మరోసారి సాయన్న కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ టికెట్ ఖరారు చేసింది.

# భట్టి విక్రమార్కపై మాజీ ఎంపీ వీహెచ్ సంచలన వ్యాఖ్యలు

*ఎంపీ టికెట్ రాకుండా భట్టి అడ్డుపడుతున్నారు : వీహెచ్*



తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 10 (తీన్మార్ న్యూస్): డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కపై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ ఎంపీ వీహెచ్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ టికెట్ తనకు రాకుండా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అడ్డుపడుతున్నారని ఆరోపించారు. ఆయన సతీమణికి ఎంపీ టికెట్ కోసం భట్టి ప్రయత్నిస్తున్నారని అన్నారు. రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలని తానే సలహా ఇచ్చానని.. అందుకే భట్టికి తనపై కోపం ఉందని షాకింగ్స్ కామెంట్స్ చేశారు. దానిని మనసులో పెట్టుకుని తనకు ఎంపీ టికెట్ రాకుండా భట్టి అడ్డుకుంటున్నారని వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తల్చుకుంటే తనకు ఖమ్మం ఎంపీ టికెట్ వస్తుందన్నారు. ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ టికెట్ తనకే దక్కుతుందనే నమ్మకం ఉందన్నారు. కాగా, ఖమ్మం ఎంపీ టికెట్‌కు కాంగ్రెస్‌లో భారీ డిమాండ్ ఉంది. ఈ టికెట్ కోసం భట్టి, మంత్రి పొంగులేటి సోదరుడు, భట్టి సతీమణి, మంత్రి తుమ్మల కొడుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. అయితే, తనకు టికెట్ రాకుండా భట్టి పడుతున్నారని మొదటి నుండి వీహెచ్ ఆరోపిస్తున్నారు. వీహెచ్ వ్యాఖ్యలపై గతంలోనే ఓ సారి భట్టి క్లారిటీ ఇచ్చినప్పటికీ.. వీహెచ్ మరోసారి అదే తరహా వ్యాఖ్యలు చేయడం కాంగ్రెస్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

# స.హ చట్టం అమలుకు దిక్కెక్కడ

**మొదటి పేజీ తరువాయి**



కనుమరుగు చేశారు. ఈ తీరుతో సమాచార హక్కు చట్టం నిర్లక్ష్యానికి కేరాఫ్ అడ్రస్ చిట్యాల మండల తహశీల్దార్ కార్యాలయం నిలిచింది. ఈ తహశీల్దార్ కార్యాలయానికి విధులు నిర్వహించడానికి అధికారులు బదిలీలపై వచ్చి వెళ్తున్న ఒక్కరికి కూడా చట్టం మీద అవగాహన లేక బోర్డు ఏర్పాటు చేసే దిక్కు లేకుండా పోయింది. ఇక్కడ బోర్డును కనుమరుగు చేసి చట్టానికి దిక్కులేకుండా చేసిన అధికారుల తీరుకు దరఖాస్తు దారులు ఇక్కట్లు పడుతున్నారు. ఏదైనా ప్రభుత్వ కార్యాలయంలో లోపలికి వెళ్ళే ముందు దర్శనం ఇవ్వాల్సిన సమాచార బోర్డు ఇక్కడ మాత్రం నామరూపాలు లేకుండానే చేశారు. ఈ ఘటనతో సమాచార హక్కు చట్టం అధికారులకి ఎంత అవగాహన ఉన్నదో తెలుస్తుందని, ఈ అధికారుల తీరుకు సమాచార హక్కు చట్టం సంరక్షణ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల గణేష్ మండిపడ్డారు. ఈ నిర్లక్షం వ్యవహరించే అధికారులపై ఉన్నత అధికారులు చర్యలు తీసుకోకపోవడం కూడా ఒక కారణమని చెప్పవచ్చు, వెంటనే నల్లగొండ జిల్లాలోనీ, చిట్యాల మండల తహశీల్దార్ కార్యాలయంలో సమాచార బోర్డు ఏర్పాటు చేయాలన్నారు.

# టెట్ దరఖాస్తు గడువు పొడిగింపు

**మొదటి పేజీ తరువాయి**

దరఖాస్తుల్లో ఏమైనా తప్పులుంటే సరిచేసుకునేందుకు ఏప్రిల్ 11 నుంచి 20 వరకు అభ్యర్థులకు అవకాశం కల్పించింది.

**పెరిగిన ఫీజులే కారణమా?**

ఈసారి నిరుద్యోగులతోపాటు ఉపాధ్యాయులు కూడా టెట్ పరీక్ష రాస్తారని విద్యాశాఖ భావించింది. కానీ ఈసారి దరఖాస్తు గడువు ముగిసే సమయానికి 2 లక్షల మంది కూడా దరఖాస్తు చేసుకోలేకపోయారు. టెట్ ఫీజులను భారీగా పెంచిన సంగతి తెలిసిందే. ఒక పేపర్కు రూ.1000, రెండు పేపర్లకు రూ.2,000 ఫీజు పెంచారు. ఈ విషయంలో అభ్యర్థుల నుంచి నిరసనలు వ్యక్తం అయినప్పటికీ ప్రభుత్వం నుంచి మాత్రం ఎలాంటి స్పందనలేదు. దీంతో అభ్యర్థులు దరఖాస్తు చేసేందుకు అంతగా ఆసక్తి చూపలేదని తెలుస్తోంది. మరోవైపు వరుసగా సెలవుల రావడంతోనూ టెట్ దరఖాస్తులపై ప్రభావం పడింది. ఈ నేపథ్యంలో టెట్ దరఖాస్తుల స్వీకరణ గడువును పెంచి, ఎడిట్ ఆప్షన్ ఇవ్వాలని రాష్ట్ర డీఎడ్, బీఎడ్ అభ్యర్థుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రావుల రామ్మోహన్రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉగాది, రంజాన్ పండుగల సెలవుల కారణంగా మీ సేవ సెంటర్లు పనిచేయలేదని, మరో మూడు రోజులు అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. ఒకవైపు దరఖాస్తులు తక్కువగా రావడం, మరోవైపు గడువు పెంచాలని వచ్చిన వినతుల నేపథ్యంలో ప్రభుత్వం మరో 10 రోజులపాటు టెట్ దరఖాస్తుకు అవకాశం కల్పించింది.

**డీఎస్సీకీ అంతే పెద్దగా దరఖాస్తుల్లేవ్**

తెలంగాణలో 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి డీఎస్సీ-2024 నోటిఫికేషన్ వెలువడిన సంగతి తెలిసిందే. దీనికి సంబంధించిన ఆన్లైన్ దరఖాస్తు ప్రక్రియ మార్చి 4న ప్రారంభమైంది. డీఎస్సీకి ముందు టెట్ నిర్వహణ తప్పనిసరి అని కోర్టు ఆదేశించడంతో ఏప్రిల్ 2తో ముగియాల్సిన గడువును జూన్ 20 వరకు పొడిగించింది. ఇఖ జులై 17 నుంచి 31 వరకు టీఎస్ డీఎస్సీ నిర్వహించనున్న సంగతి తెలిసిందే.అయితే డీఎస్సీకి కూడా ఇప్పటి వరకూ పెద్దగా దరఖాస్తులు రాలేదు. పోస్టులు పెరిగినా కొత్తగా వచ్చిన దరఖాస్తులు తక్కువగానే ఉన్నాయి. రాష్ట్రంలో టీచర్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం డీఎస్సీని ప్రకటించింది. దీనికి కొత్తగా 37,700 దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. గతేడాది 5,089 పోస్టుల భర్తీకి ఇచ్చిన నోటిఫికేషన్ కోసం 1.77 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరు మళ్ళీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదు. దీంతో మొత్తం దరఖాస్తుల సంఖ్య 2.14 లక్షల మంది వరకు దరఖాస్తులు సమర్పించారు.

**మే 20 నుంచి జూన్ 3 వరకు టెట్ పరీక్షలు**

ప్రకటించిన షెడ్యూలు ప్రకారం మే 20 నుంచి జూన్ 3 వరకు కంప్యూటర్ ఆధారిత విధానంలో టెట్ పరీక్షలు నిర్వహించనున్నారు. పరీక్షకు సంబంధించిన హాల్టికెట్లను ఏప్రిల్ 15 నుంచి అందుబాటులో ఉంచనున్నారు. ఆయాతేదీల్లో ఉదయం 9 గంటల నుంచి 11.30 వరకు పేపర్-1, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4.30 వరకు పేపర్-2 పరీక్ష నిర్వహిస్తారు. పరీక్ష ఫలితాలను జూన్ 12న విడుదలచేయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 11 జిల్లా కేంద్రాల్లో టెట్ పరీక్షలు నిర్వహించనున్నారు. దరఖాస్తు సమయంలో అభ్యర్థులకు ఏమైనా సందేహాలుంటే 7075701768, 7075701784 నంబర్లలో సంప్రదించవచ్చు.

**వీరు అర్హులు**

టెట్ పేపర్-1కి డీఈడీ అర్హత ఉండాలి. ఇంటర్లో జనరల్ అభ్యర్థులకు 50 శాతం, ఇతరులకు 45 శాతం మార్కులు తప్పనిసరిగా ఉండాలి. ఒకవేళ అభ్యర్థులు 2015లోపు డీఈడీలో చేసిఉంటే జనరల్ అభ్యర్థులకుఇంటర్లో 45 శాతం, ఇతరులకు 40 శాతం మార్కులు ఉన్నా అర్హులే.
టెట్ పేపర్-2కి డిగ్రీ, బీఈడీ ఉండాలి. జనరల్ అభ్యర్థులకు డిగ్రీలో 50 శాతం, ఇతరులకు 45 శాతం మార్కులు ఉండాలి. 2015లోపు బీఈడీ అయితే జనరల్కి 50 శాతం, ఇతరులకు 40 శాతం మార్కులు ఉన్నా అర్హులే. సర్వీస్ టీచర్లు కూడా టెట్ రాయవచ్చు.

**పరీక్ష విధానం:**

టెట్ పరీక్షలకు సంబంధించి 150 మార్కులకు పేపర్-1, 150 మార్కులకు పేపర్-2 నిర్వహించనున్నారు. ఒక్కో పేపరులో 150 ప్రశ్నలు ఉంటాయి. పేపర్-1లో 5 విభాగాలు ఉంటాయి. ఒక్కో విభాగంలో 30 ప్రశ్నలు- 30 మార్కులు కేటాయించారు. ఇక పేపర్-1లో 4 విభాగాలు ఉంటాయి. వీటిలో మొదటి మూడు విభాగాల్లో 30 ప్రశ్నలు- 30 మార్కులు, నాలుగో విభాగానికి 60 ప్రశ్నలు - 60 మార్కులు కేటాయించారు.

పరీక్షల్లో అర్హత మార్కులు
60 శాతం, బీసీలకు 50 శాతం, ఎస్సీ-ఎస్టీ-దివ్యాంగులకు 40 శాతంగా నిర్ణయించారు.

**ముఖ్యమైన తేదీలు**

టెట్-2024 నోటిఫికేషన్: 14.03.2024.
టెట్-2024 ఇన్ఫర్మేషన్ బులిటెన్, సమగ్ర నోటిఫికేషన్: 22.03.2024.
ఆన్లైన్ దరఖాస్తు, ఫీజు చెల్లింపు ప్రారంభం: 27.03.2024.
ఆన్లైన్ దరఖాస్తు. ఫీజు చెల్లింపునకు చివరితేది: 10.04.2024. (20.04.2024 వరకు పొడిగించారు)
హాల్టికెట్ల డౌన్లోడ్: 15.05.2024 నుంచి.
టెట్-2024 పరీక్ష తేదీలు: 20.05.2024 - 03.06.2024.

## ముస్లింలందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 10 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలోని ముస్లిం సోదరులందరికీ సీఎం రేవంత్ రెడ్డి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈద్ ఉల్ ఫితర్ వేడుకలను రాష్ట్రంలోని ముస్లింలందరూ ఆనందంగా జరుపుకొని అల్లా దీవెనలను అందుకోవాలని ఆకాంక్షించారు. నెల రోజుల కఠిన ఉపవాస దీక్షల అనంతరం జరుపుకునే రంజాన్ పండుగను ముస్లింలు తమ కుటుంబ సభ్యులు, బంధు మిత్రులందరితో ఇంటిల్లిపాది సంతోషంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. అన్ని సేవలకు మించి మానవ సేవ అత్యున్నతమైనదని చాటి చెప్పే రంజాన్ పండుగ లౌకిక వాదానికి, మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. ముస్లింల పవిత్ర గ్రంథం ఖురాన్ ఉద్భవించిన రంజాన్ మాసంలో ముస్లింలు అనుసరించే కఠోర ఉపవాస దీక్షలు, క్రమశిక్షణతో నిర్వహించే ప్రార్థనలు, జకాత్, ఫిత్రా పేరుతో పేదలకు చేసే దాన ధర్మాలు మానవాళికి ఆదర్శంగా నిలుస్తాయన్నారు రేవంత్ రెడ్డి.

# ఏ కోర్టుకు వెళ్లినా కవితకు చుక్కెదురే

**మొదటి పేజీ తరువాయి**

పాటు, మరోపక్క సిబిఐ కూడా విచారణకు రెడీ అవ్వడంతో ఎమ్మెల్సీ కవిత ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు.

**కవిత సీబీఐ విచారణ పిటీషన్ వాదనలు**

తనకు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా సిబిఐ తనను ఇంటరాగేషన్ చేయడాన్ని సవాల్ చేస్తూ కవిత తరుపున న్యాయవాది కోర్టు దృష్టికి చేశారు. దీనిపై బుధవారం కోర్టులో విచారణ జరిగింది. అయితే కోర్టులో వాదనల సందర్భంగా కవితను ఏప్రిల్ 6వ తేదీన తీహార్ జైల్లో సిబిఐ విచారించినట్లు, సిబిఐ కోర్టుకు తెలిపింది. అంతేకాదు సిబిఐ కవిత దాఖలుచేసిన పిటిషన్ పై రిప్లై కాపీ ఇవ్వలేదు.

**వాదనలు అప్పుడే వినిపిస్తామన్న సీబీఐ**

దీనికి రిప్లై ఇవ్వాల్సిన అవసరం లేదని కోర్టు దృష్టికి తీసుకు వెళ్ళిందిసిబిఐ. ప్రత్యేక న్యాయమూర్తి కావేరి భవేజాకు సిబిఐ న్యాయవాది తాము ఈ కేసుకు సంబంధించి 26వ తేదీన వాదనలు వినిపించేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొంది. అయితే కవిత తరపున కోర్టులో వాదించిన రానా, మోహిత్ రావులు సాయంత్రం గత శనివారం సాయంత్రం ఐదున్నర గంటలకు ఆర్డర్ వచ్చిందని అయితే కవితను ఆరవ తేదీన మధ్యాహ్నం 12:30 గంటలకే సిబిఐ విచారించిందన్నారు.

**ఆ ఆదేశాలు నిలుపుదల చెయ్యండి : కవిత వాదన**

ఆర్డర్ రాకుండానే సిబిఐ అధికారులు కవితను విచారించారని కోర్టు దృష్టికి తీసుకువెళ్లారు. అయితే ముందుగా విచారించాలి అంటే మరో అప్లికేషన్ దాఖలు చేయాల్సి ఉంటుందని జడ్జి సూచించారు. తన తరపు వాదనలు వినిపించే వరకు కోర్టు ఆదేశాలను తాత్కాలికంగా నిలిపివేయాలని, సిబిఐ విచారించడానికి వీల్లేదని కవిత తరపు న్యాయవాది కోర్టుకు విజ్ఞప్తి చేశారు.

**విచారణ ఏప్రిల్ 26కు వాయిదా**

ఏప్రిల్ 5వ తేదీన తీహార్ జైల్లో ఉన్న కవితను సిబిఐ విచారించడానికి కోర్టు అనుమతి తీసుకుంది. రానున్న వారం రోజుల్లో ఎప్పుడైనా సరే కవితను విచారించడానికి అనుమతి కావాలని సిబిఐ కోరడంతో కోర్టు దానికి అనుమతినిచ్చింది. అయితే తనకు నోటీసు ఇవ్వకుండా విచారణ చేయడంపై ట్రయల్ కోర్టుకు వెళ్లిన కవిత, తన విచారణ ఆదేశాలను నిలుపుదల చేయాలని కోర్టును కోరారు. ఈ మేరకు నేడు విచారణ జరగగా కోర్టు ఈ కేసు విచారణను ఈనెల 26వ తేదీ మధ్యాహ్నం 12:30 గంటలకు వాయిదా వేసింది.

# నిషేధిత భూముల వివాదంపై వివరణ కోరిన హైకోర్టు ఆదేశం

## ప్రైవేట్ కంపెనీలకు అప్పగించడంపై రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 10 (తీన్మార్ న్యూస్): నిషేధిత భూముల వివాదంపై వివరణ ఇవ్వాలని హైకోర్టు ఆదేశించింది. రంగారెడ్డి జిల్లా సరూర్‌నగర్ మండలంలో దాదాపు రూ.2 వేల కోట్ల విలువైన భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించి ప్రైవేట్ కంపెనీలకు అప్పగించడంపై వివరణ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ వ్యవహారంపై కౌంటర్లు దాఖలు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్, రిజిస్ట్రార్ తదితరులను ఆదేశించింది. సరూర్‌నగర్ మండలం బహదూర్‌గూడ సర్వే నంబర్ 49/13బీలోని 14.31 ఎకరాలు, సరూర్‌నగర్ మండలం సర్వే నంబర్ 9/4లోని 21.09 ఎకరాలు కలిపి మొత్తం 36 ఎకరాలు నిషేధిత జాబితాలో ఉన్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఈ భూములను సౌత్ ఇండియా రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ప్రైవేట్ లిమిటెడ్‌కు కేటాయించారు. ఆ తర్వాత దీనిపై పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అభ్యంతరం వ్యక్తం చేయడంతో నిషేధిత జాబితాలో చేర్చారు. 2021, మార్చి 13న రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆ భూములను నిషేధిత జాబితా నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. అనంతరం ఆ భూములను సౌత్ ఇండియా రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌తోపాటు జీఆర్ ఇంట్రాకెమ్ లిమిటెడ్, శ్రీ ఇందిరా డిస్టిల్లర్, సిరి సెల్లర్స్, సుదర్శన్ ల్యాబొరేటరీస్‌కు ఇవ్వడంతో వారు ఎస్ఆర్ ఇన్‌ఫ్రా అండ్ డెవలపర్స్, వాసవీ గ్రూప్‌లకు రిజిస్ట్రేషన్ చేశారు.దీంతో అక్కడ నిబంధనలకు విరుద్ధంగా హౌసింగ్ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టారని, నిషేధిత జాబితా నుంచి భూములను తొలగించే అధికారం కలెక్టర్‌కు లేదని ఎల్‌బీనగర్‌కు చెందిన సామాజిక కార్యకర్త అశోక్ కుమార్ ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. ఈ భూములను నిషేధిత జాబితాలో చేర్చేలా అధికారులకు ఆదేశాలివ్వాలని కోరారు. ఈ పిల్‌పై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జే అనిల్ కుమార్ ధర్మాసనం ఇటీవల విచారణ చేపట్టింది. వాదనలు విన్న అనంతరం ప్రతివాదులకు నోటీసులు జారీచేసి, విచారణను వాయిదా వేసింది.

# ప్రభుత్వ లాంఛనాలతో డీజీ రాజీవ్‌రతన్ ఐపిఎస్ అంత్యక్రియలు

**మొదటి పేజీ తరువాయి**

మ్యాక్ బీటీఆర్ గేటెడ్ కమ్యూనిటీలో ఉంటున్న రాజీవ్ రతన్ ఆయన కుమారుడితో కలిసి మంగళవారం ఉదయం జాగింగ్ కోసం బయటికి వెళ్లారు. 6.40 గంటల సమయంలో అస్వస్థతకు గురయ్యారు. విపరీతమైన గుండెనొప్పితో బాధపడుతున్న ఆయనకు కుమారుడు కార్డియో పల్మనరీ రిససిటేషన్ (సీపీఆర్) చేసిన అనంతరం కొంతవరకు కోలుకున్నారు. మళ్లీ నొప్పి తీవ్రమవడంతో డ్రైవర్‌ను పిలిచి గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రికి తరలించారు. అయితే తీవ్ర గుండెపోటుతో అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు ప్రకటించారు. ఆయన ఆకస్మిక మరణం రాష్ట్ర పోలీస్‌శాఖను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. రాజీవ్ రతన్‌కు పోలీస్‌శాఖలో ముక్కుసూటి అధికారిగా పేరుంది.

# బీజేపీ, బీఆర్ఎస్‌లది గల్లీల్లో కుస్తీ.. ఢిల్లీలో దోస్తీ

**సానుభూతి ఓట్ల కోసం కేసీఆర్ పాట్లు**

**బీఆర్ఎస్ బీజేపీలపై విమర్శలు గుప్పించిన మంత్రి పొన్నం**



తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 10 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ బీజేపీలపై మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శలు గుప్పించారు. కొండగట్టులో పెద్ద అంజన్న విగ్రహం పెడతామని, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మాటిచ్చారని ఇప్పుడా మాట ఏమైందని ప్రశ్నించారు. ఇచ్చిన మాట తప్పితే అంజన్న ఊరుకుంటారా.. అందుకే జైలుకు పంపించాడని సెటైర్లు వేశాడు. కవిత అరెస్ట్ పేరుతో బీజేపీ ఓట్లు అడుగుతోందని.. సానుభూతి ఓట్ల కోసం కేసీఆర్ ప్రయత్నిస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ పొన్నం ఆరోపించారు. బీజేపీ, బీఆర్ఎస్‌ది గల్లీలో కుస్తీ, ఢిల్లీలో దోస్తీఅన్నారాయన.

తీన్మార్
తెలుగు దినపత్రిక

## ఆటపాటలే పిల్లలకు గెలుపు బాటలు

కోపం, ఆవేశం, బాధ లాంటివి కలిగినా అవన్నీ ప్రక్కనపెట్టి సర్దుకొని ఆటలు ఆడవ లసినదేనని, గెలుపు ఓటములు సహజమని, ఎవరూ నేర్పకుండానే వారికి అలవడుతాయి. ప్రతి ఆటకు వేరువేరు నియమాలు ఉంటా యని, వాటిని తప్పకుండా పాటిస్తేనే ఆటలు ఆడగలమని అప్రయత్నంగానే చిన్నారులు నేర్చుకుంటారు. మార్కెట్‌లో తక్కువ ధరలో దొరికే మెదడుకు మేత ఆటలు, పజిల్స్ తయారు చేయడం, సుడోకు నింపడం, రూబిక్ క్యూబ్ కలపడం, తికమక ఆట వస్తువులు, కలర్ బ్రిక్స్ లాంటివి చిన్నారులకు అందుబాటులో ఉంచి నేర్పించడం వల్ల సమయాన్ని సద్వినియోగ పరుచుకుంటూ ఏకాగ్రతను పెంచుకోగలుగుతారు.

వేసవి సెలవులు అంటే చిన్నారులకు ఎంతో ఇష్టం. ఎంత సేపూ మొబైల్ ఫోన్లలో గేమ్స్, టివిలో సినిమాలు కాకుండా చిన్నారులకు ప్రత్యేకంగా ఏమైనా నేర్పించవచ్చని ఆలోచించండి. తల్లిదండ్రులారా మీ పిల్లలకు ప్రత్యేక, వినూత్న ఆలోచనలు కలిగేలా ప్రోత్సహించండి. 'బాల్యపు ఆనందాలను వేసవి సెలవుల్లో ఇంట్లో తల్లిదండ్రులు, పెద్దలు చిన్నారులకు అందించడానికి ప్రయత్నించాలి. ముఖ్యంగా పూర్వప్రాథమిక విద్య నేర్చుకొనే పిల్లల నుండి ప్రాథమిక పాఠశాలకు వెళ్లే వయసున్న చిన్నారుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించడం ఎంతైనా అవసరం. కాబట్టి ఈ రెండు నెలలు ప్రణాళిక బద్ధంగా చిన్నారులతో గడుపుచు వారికి ఆనందాన్ని, విజ్ఞానాన్ని అందించండి. దీనికి మీరు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాల్సి అవసరం ఏమి లేదు. మీ ఇంట్లో మీ పిల్లలతో ఆడుతూ పాడుతూ నేర్పించవచ్చు.

మీరేమీ చేయవచ్చు

పిల్లల్లో చదువుతో పాటు సృజనాత్మకత పెంచడానికి వివిధ ప్రక్రియలు పెంపొందించవచ్చు. బొమ్మలు వేయడం నేర్పాలని అనుకుంటే కలర్ పెన్సిల్స్, క్రేయన్స్, కొన్ని వాటర్ కలర్స్ ఉంటే చాలు. నచ్చిన బొమ్మ గీయడం, గీతలతో బొమ్మలు, నమూనాలు, సున్నాలతో బొమ్మలు, రంగులు వేయడం, వస్తువులను చూసి బొమ్మలు గీయడం, మట్టితో బొమ్మలు, అగ్గిపుల్లను అతికిస్తే బొమ్మ, చేతి గాజు ముక్కలతో బొమ్మలు, ఇసుక అంటించి బొమ్మలు వేయడం, పప్పులు, ధాన్యాలు అతికించి బొమ్మలు, పెన్సిల్ చెక్కతో బొమ్మలు ఇలా ఇంట్లో ఉన్న రకరకాల పదార్థాలతో, వ్యర్థాలతో ప్రతి దానికీ అర్థాన్ని కల్పిస్తూ నేర్పించ వచ్చు. ఇలా చేయడం వల్ల చిన్నారుల్లో సృజనాత్మకత పెరుగుతుంది. దీని వల్ల మంచి ఆలోచన విధానం పెరిగి, తమ తోటి పిల్లలతో వారు రూపొందించిన చిత్రానికి కథ, మాటలు అల్లి వారి భాషలో వ్యక్తీకరిస్తారు. మనము ఊహించిన దాని కంటే వినూత్నంగా వారు వాటి గురించి చెప్పగలుగుతారు.

ఇవి నేర్పించవచ్చు

ఇంకా మిగిలిన సమయాల్లో పిల్లలకు భారత, భాగవత, రామాయణ, పంచతంత్ర కథలు చెప్పండి, వారితో తిరిగి చెప్పించండి. ఇలా చేయడం వల్ల వారిలో ధారణశక్తి పెరిగి స్పష్టంగా మాట్లాడడం, తప్పులు లేకుండా, భయం లేకుండా మాట్లాడడం అలవాటు అవుతుంది. సుమతీ శతకం, వేమన శతకం లాంటి శతకాల నుండి నీతి పద్యాలు నేర్పించండి. వారు వినేలా, తిరిగి చెప్పేలా చూస్తే వారు ఉత్సాహంగా నేర్చుకుంటారు. రాగయుక్తంగా పాడడం వల్ల వారు పాటలు పడడం అంటే ఇష్టపడే అవకాశం ఉంది. చిన్నారులు ఒకసారి ఇటు వైపు ఆలోచించడం మొదలు పెడితే ఇక వారికి కాలమే సరిపోదు. మీరు కేవలం పరిశీలకులుగా మాత్రం ఉంటే చాలు. ఇలా చేయడం వల్ల వారిని ఉన్నతులుగా ఎదగడానికి అవకాశం కల్పించిన వారు అవుతారు. అంతేకాక చిన్నారులను అన్ని రంగాల్లో ప్రోత్సహించిన వారు కూడా అవుతారు.

ఇవి ఆడించవచ్చు

మీ తీరిక వేళల్లో ఇంట్లో కూర్చొని 'మరుగున పడనున్న' గ్రామీణ ఆటలను నేర్పించవచ్చు. పులి మేక, పచ్చీసు, గవ్వలాట, అష్ట చెమ్మ, కచ్చకాయలు, కైలాసం లాంటి ఆటలు ఆడే విధానం ఒకసారి నేర్పిస్తే వారు ఆడుకునే అవకాశం ఉంటుంది. దీని వల్ల ఆట నియమాలు, గెలుపు ఓటములు సమంగా స్వీకరించడం, గెలవడానికి ప్రయత్నించడం నేర్చుకుంటారు. ఆటలాడుతూ పెరిగిన పిల్లలు ఓటమికి అతిగా కుంగిపోవడం గాని, ఒక్క గెలుపుతో ఇక చెయ్యాల్సింది లేదన్నట్టు ఉండడం గాని చెయ్యరు. ఆటలలో ప్రతి చిన్న వ్యక్తిగత విజయం ఆత్మవిశ్వాసాన్ని పెంచుతు, చదువులలో నెమ్మదిగా ఉండే పిల్లలకు తన నైపుణ్యానికి జట్టులో లభించే గుర్తింపు వల్ల ఆత్మగౌరవం పెరిగి చదవడంలో ఆసక్తి పెంచుకుంటాడు.

వీటిని తయారు చేయించవచ్చు

ఇంట్లో ఉండే చిత్తు పేపర్స్‌తో పాము, తరాజు, పంచపాల, తుపాకీ, జల్లెడ, చొక్కా, కేమెరా, గులాబీ పువ్వు, పూలబుట్టి, రాకెట్, పడవ, కత్తి పడవ, తల, ఇల్లు లాంటి ఎన్నో రకాల బొమ్మలు తయారు చేయడం కూడా నేర్పించవచ్చు. దీనికి మీరు కేవలం అతికించడానికి గమ్, కొన్ని రంగు కాగితాలు, పాత దినపత్రికలు అందుబాటులో ఉంచితే చాలు. మీరు ఊహించని బొమ్మలు కూడా తయారు చేసి మీకు బహుమతిగా ఇస్తారు. పిల్లల్లో సహజంగా ఉన్న తెలివి తేటలు బయటకు వచ్చే అవకాశం ఉంది. అందుకే మీ పిల్లలకు మీరు మంచి నడవడికతో పాటు సృజనాత్మకత పెంచే అన్ని సహజసిద్ధ ఆటలు, పనులు నేర్పించండి.

ఇవి నేర్చుకుంటారు

కోపం, ఆవేశం, బాధ లాంటివి కలిగినా అవన్నీ ప్రక్కనపెట్టి సర్దుకొని ఆటలు ఆడవలసినదేనని, గెలుపు ఓటములు సహజమని, ఎవరూ నేర్పకుండానే వారికి అలవడుతాయి. ప్రతి ఆటకు వేరువేరు నియమాలు ఉంటాయని, వాటిని తప్పకుండా పాటిస్తేనే ఆటలు ఆడగలమని అప్రయత్నంగానే చిన్నారులు నేర్చుకుంటారు. మార్కెట్‌లో తక్కువ ధరలో దొరికే మెదడుకు మేత ఆటలు, పజిల్స్ తయారు చేయడం, సుడోకు నింపడం, రూబిక్ క్యూబ్ కలపడం, తికమక ఆట వస్తువులు, కలర్ బ్రిక్స్ లాంటివి చిన్నారులకు అందుబాటులో ఉంచి నేర్పించడం వల్ల సమయాన్ని సద్వినియోగ పరుచుకుంటూ ఏకాగ్రతను పెంచుకోగలుగుతారు. నాటి కాలంలో పిల్లలకు అన్నం తినిపించాలంటే ఇంట్లో నుండి చిన్నారులని వాకిట్లోకి లేదా ఆరుబయటకు తీసుకు వెళ్లి చందమామను చూపించడమో లేదాపాట పాడుతూ ప్రకృతి దృశ్యాలు చూపిస్తూ గోరుముద్దలు తిని పించేవారు. కానీ నేటి కాలంలో అలా జరగడం లేదు. ఆకాశాన్ని, ప్రకృతిని చూపించే తీరికా లేదు. పాట పాడుతూ తినిపించేటంత ఓపిక లేదు.

## బంజారా సమాజం కోసం ప్రత్యేక
# ఏకలవ్య పాఠశాలల ఏర్పాటుకు కృషి

### - ఎంపీ బీబీ పాటిల్



టేక్మాల్, ఏప్రిల్ 10(తీన్మార్ న్యూస్): శ్రీశ్రీశ్రీ పౌరదేవి మఠం పీఠాదిపతులు బాబూ సింగ్ మహారాజ్, బాబు సింగ్ మహారాజ్ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ భోగ్ భండార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డి తో కలిసి ఎంపీ బీబీ పాటిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంపీ బీబీ పాటిల్ మాట్లాడుతూ సేవాలాల్ జయంతి వేడుకలను జాతీయ స్థాయిలో జరుపుటకు అనేక సార్లు పార్లమెంట్ లో ప్రస్తావించానని తెలిపారు. బంజారా సమాజం కోసం ప్రత్యేక ఏకలవ్య పాఠశాలలు పిట్లం, ఇంకొన్ని మండలాల్లో ఏర్పాటుకు కృషి చేయడం జరిగిందని పేర్కొన్నారు. గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేయడం కోసం గత పది సంవత్సరాలుగా కృషి చేస్తున్నాను. అలాగే స్కిల్ డెవలప్మెంట్, స్టడీ సర్కిల్ వంటి అనేక విద్యా రంగం లో ప్రయత్నం చేసినా కేంద్రంలో,



రాష్ట్రంలో ప్రభుత్వాలు వేరు వేరు అయినందున అనుకున్న స్థాయిలో అభివృద్ధి పనులు పూర్తి కావాల్సి ఉందని, ఇప్పుడు కేంద్రం లోని మోడీ ప్రభుత్వం దేశాన్ని విశ్వగురువుగా నిలుపుటకు ఎన్నో రకాలుగా కృషి చేస్తున్నది. అందులో భాగంగా ఇప్పుడు కేంద్రం సహకారంతో తప్పకుండా మిగిలిన పనులు పూర్తి చేసుకుని రెట్టింపు వేగంతో జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంను అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఎమ్మెల్యే వెంకరమణ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ, మాజీ ఎమ్మెల్యే గంగారం, కామారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు అరుణ తార, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గోదావరి అంజి రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్లుపేట రాజు, టేక్మాల్ మండల అధ్యక్షుడు నవీన్, మండల ప్రధాన కార్యదర్శి సిద్ధిరాములు, బిసి మోర్చా అధ్యక్షులు శేఖర్, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు సేనాపతి, బంజారా నాయకులు భాద్యి నాయక్ మరియు బంజారా సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రీమియర్ లీగ్ అధ్వర్యంలో అర్పిఎల్ 6 క్రికెట్





ఆత్మకూర్, ఏప్రిల్ 10(తీన్మార్ న్యూస్): ఆత్మకూరు మండలం రేచింతల గ్రామంలో ఉగాది పండుగ పురస్కరించుకొని బుధవారం రోజు రేచింతల క్రికెట్ ప్రీమియర్ లీగ్ ఆధ్వర్యంలో ఆర్పిఎల్ 6 క్రికెట్ టోర్నమెంట్ను నిర్వహించారు. ఈ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ కు ముఖ్య అతిథులుగా రేచింతల గ్రామ మాజీ సర్పంచ్ సరోజ రాఘవేంద్ర, ఎంపిటిసి అలివేల బీసన్న, విష్ణువర్ధన్ రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ క్రికెట్ ప్రీమియర్ లీగ్ లో ప్రతి బహుమతిని ఎస్ఎస్ ఈగల్ కెప్టెన్ బేరి శేఖర్ టీం కైవసం చేసుకొనగా ఒకటి బహుమతి తాత రూ. 15016/- రూపాయలు గొల్ల రమేష్ గొల్ల చెన్నయ్య క్రీడాకారులకు అందజేశారు. రెండో బహుమతిని వరుణ్ వారియర్స్ కెప్టెన్ మన్యం రాజు క్రీడాకారులు కైవసం చేసుకోగా బహుమతి దాత కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఎం యాదయ్య రూ. 10016/- రూపాయలను క్రీడాకారులకు అందజేశారు.

ఈ కార్యక్రమంలో క్రికెట్ ప్రీమియర్ లీగ్ మేనేజ్మెంట్ శ్రావణ్ కుమార్ రెడ్డి, శశిధర్ రెడ్డి, గొల్ల రాజు, గుజ్జుల మహేష్, లక్ష్మి కాంత్ రెడ్డి, బి. భాస్కర్, మాజీ వార్డ్ మెంబర్ లక్ష్మణరావు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# పెబ్బేరు మున్సిపల్ పరిధిలో దొంగల భీభత్సం

### - ఏకంగా తొమ్మిది షాపుల్లో చోరీ
### - దర్యాప్తు చేస్తున్న పోలీసులు






పెబ్బేరు, ఏప్రిల్ 10(తీన్మార్ న్యూస్): మంగళవారం అర్ధరాత్రి, తెల్లవారితే బుదవారం నాడు వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలో గుర్తు తెలియని దుండగులు దుకాణాల షట్టర్లను రాడ్లతో పైకి లేపి చోరీకి పాల్పడ్డారు. ఒకేసారి 9 దుకాణాల్లో చోరీలకు పాల్పడ్డారు. లేడీస్ కార్నర్ షాపులో 45వేలు, మొబైల్ షాపులో 25వేల విలువ గల ఫోన్లు దొంగలు ఎత్తుకెళ్లినట్లు తెలుస్తోంది. పెబ్బేరు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం పెబ్బేరు పట్టణంలోని బస్టాండు ఎదురుగా ఉన్న మేఘన లేడీస్ కార్నర్, మొబైల్ షాపు దుకణాల్లో, గుర్తు తెలియని దుండగులు దొంగతనానికి పాల్పడ్డారు. తోమాలపల్లి గ్రామానికీ చెందిన గుడిసె మేఘనకు చెందిన షాపులో రూ. 45వేలు, తిప్పాయిపల్లి గ్రామానికీ చెందిన మొబైల్ షాపులో 25 వేల విలువ గల వస్తువులు, దొడ్ల డైరీలో 6వేలు, కిరాణంలో 4వేలు, దొంగతనానికి గురయ్యాయని బాధితులు ఫిర్యాదు చేశారు. మున్సిపల్ కాంప్లెక్సోని దుకాణాలలో చోరీ జరిగిన సమయంలో ముగ్గురు లేదా నలుగురు యువకులు తెల్లటి స్కూటీపై తచ్చాడుతున్నట్లు ఇతర షాపుల వద్ద నున్న సీసీ కెమెరాల్లో రికార్డు కాగా వాటిని ఆధారంగా చూసుకొని కూడా పోలీసులు దర్యాప్తు జరుపుతున్నట్లు తెలుస్తోంది. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పెబ్బేరు ఎస్ఐ హరి ప్రసాద్ రెడ్డి తెలిపారు. మున్సిపల్ కాంప్లెక్సోని దుకాణాలలో చోరీ జరిగిన సమయంలో ముగ్గురు లేదా నలుగురు యువకులు తెల్లటి స్కూటీపై తచ్చాడుతున్నట్లు ఇతర షాపుల వద్ద నున్న సీసీ కెమెరాల్లో రికార్డు కాగా వాటిని ఆధారంగా చూసుకొని కూడా పోలీసులు దర్యాప్తు జరుపుతున్నట్లు తెలుస్తోంది.

# ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు





### - బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వెచ్చా సందీప్ కుమార్

పాలకవీడు, ఏప్రిల్ 10(తీన్మార్ న్యూస్): పాలకవీడు మండల పరిధిలోని జాన్ పహాడ్ మసీదులలో పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా గత 30 రోజులుగా భక్తి శ్రద్ధలతో ఉపవాస దీక్షతో ఉన్నటువంటి ముస్లిం సోదరులకు బుధవారం రోజున జాన్ పహాడ్ మసీదులో బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వెచ్చా సందీప్ కుమార్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పిడమర్తి ప్రేమ్ కుమార్, సాంబయ్య, ముస్లిం మత పెద్దలు షేక్ బాల సైదా, షేక్ పీర్ సాహెబ్, షేక్ సైదులు,గన్నే సైదా,తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి




### - సీడీపిఓ ఎం.స్వరాజ్యం

భువనగిరి, ఏప్రిల్ 10(తీన్మార్ న్యూస్): అంగన్వాడీ కేంద్రాలను పిల్లలు, తల్లులు సద్వినియోగం చేసుకుని ఆరోగ్యంగా ఉండాలని భువనగిరి సీడీపీఓ ఎం.స్వరాజ్యం కోరారు. బుధవారం భువనగిరి పట్టణంలోని అంబేద్కర్ నగర్, అర్బన్ కాలనీల్లో జరిగిన " ఈ సీ సీ డే" కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అనంతరం 3౦,4౦ పిల్లలకు ప్రోగ్రేస్ కార్డు లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కే. పద్మ అంగన్వాడీ టీచర్లు కే.సునీత, సీ ఎచ్ రూప, అంబేద్కర్ నగర్, అర్బన్ కాలనీ తల్లులు, పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింలకు రంజాన్ తోఫా



### - మాజీ మార్కెట్ చైర్మన్ గౌని బుచ్చారెడ్డి

పెబ్బేరు, ఏప్రిల్ 10(తీన్మార్ న్యూస్): పెబ్బేరు పట్టణంలోని మాజీ మార్కెట్ చైర్మన్ గౌని బుచ్చారెడ్డి బుదవారం 100 మంది ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా అందజేశారు. రంజాన్ పండుగ జరుపుకోనున్న నేపథ్యంలో వారి నివాసంలో ముస్లింలకు రంజాన్ తోఫా పేరిట కానుకలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ చైర్మన్ గౌని బుచ్చారెడ్డి మాట్లాడుతూ,భక్తి విశ్వాసాలకు ప్రతీక రంజాన్ పండగ అని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ ఎండి ముస్తాఖ్, ఖాజా, అక్రమ్ ముస్లిం నాయకులు, ముస్లిం మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి ఖిల్లా పైన కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం మాడిశెట్టి



రాజాపేట, ఏప్రిల్ 10(తీన్మార్ న్యూస్): పార్లమెంటు ఎన్నికల్లో భువనగిరి ఖిల్లాపై కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని జిల్లా కాంగ్రెస్ నాయకులు మాడిశెట్టి సురేష్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో రాజపేట మండలం నుంచి అత్యధిక మెజార్టీ ఇచ్చి గెలిపించుకుంటామని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుల్లా పనిచేసి కాంగ్రెస్ పార్టీ గెలుపుకై తోడ్పడాలని కోరారు.

## అంగరంగ వైభవంగా ఉగాది సంబరాలు సంబరాలు



వనపర్తి నియోజకవర్గం ప్రతినిధి, ఏప్రిల్ 10(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా, పెద్దమందడి మండలం, అల్వాల గ్రామంలో నూతన తెలుగు సంవత్సరం అయినా ఉగాది పండుగను ఉదయం నుండి గ్రామ దేవాలయం లో పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు ఇచ్చి సంధ్యవేళ ఎద్దుల బండ్లు,ట్రాక్టర్లు, బైక్,లను గుడి చుట్టూ ప్రదక్షిణలు చేసి ఊరి చివర బావిలో వెలిసిన ఆంజనేయుడి విగ్రహానికి పూజ కార్యక్రమం నిర్వహించి భజనలు చేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు, భక్తులు, ప్రజలు, యువత పాల్గొన్నారు.

## పతాంజలి కేసు.. క్షమాపణలు అంగీకరించం: సుప్రీంకోర్టు

ఢిలీ: పతంజలి ఆయుర్వేద సంస్థ వ్యవస్థాపకులు రాందేవ్ బాబా, ఆ సంస్థ ఎండీ ఆచార్య బాలకృష్ణపై సుప్రీంకోర్టు మరోసారి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. వారి క్షమాపణలను అంగీకరించబోమని, చర్యలకు సిద్ధంగా ఉండాలని హెచ్చరించింది. వారివురు సమర్పించిన ప్రమాణ పత్రాలను జస్టిస్ హిమా కోహ్లీ, జస్టిస్ అహసనుద్దీన్ అమానుల్లా నేతృత్వంలోని ధర్మాసనం తిరస్కరించింది. ఈ కేసులో తాము ఉదారంగా వ్యవరించలేమంటూ స్పష్టంచేసింది.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న చిన్నారెడ్డి, ఆదిత్య రెడ్డి





వనపర్తి నియోజకవర్గం ప్రతినిధి, ఏప్రిల్ 10(తీన్మార్ న్యూస్): పెద్దమందడి మండల ప్రాంతంలో మంగళవారం రాష్ట్ర ప్రణాళిక ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి మరియు వారి కుమారుడు ఆదిత్య రెడ్డి, ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. చిన్నారెడ్డి మాట్లాడుతూ రంజాన్ పర్వదిన సందర్భంగా ఇఫ్తార్ విందులో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ప్రేమానురాగాలు కలిగి ఒకరికొకరు సహాయం చేస్తూ మెలగాలని ముస్లిం సోదరులకు సూచించారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకుడు సతీష్ రెడ్డి, అల్వాల్ కాంగ్రెస్ నాయకుడు లక్ష్మీకాంత్ రెడ్డి, మండల వైస్ యూత్ ప్రెసిడెంట్ నరేష్ రెడ్డి, కార్యకర్తలు, మైనార్టీ సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే



వనపర్తి నియోజకవర్గ ప్రతినిధి, ఏప్రిల్ 10(తీన్మార్ న్యూస్): ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం వనపర్తి శ్రీశ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు రమేష్ ఎమ్మెల్యే పేరున ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి వారికి అర్చన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ను పూలమాల శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ప్రకాష్, బి.నాగేష్, కోశాధికారి ప్రకాష్, కమిటీ సభ్యులు రాము, అశోక్ రెడ్డి, జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## దశదినకర్మలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



ఆత్మకూర్, ఏప్రిల్ 10(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా అమరచింత మండలం బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అక్కల నరసింహులు గౌడ్ మాతృమూర్తి అక్కల వెంకటేశ్వరమ్మ గత రెండు రోజుల క్రితం అనారోగ్య కారణం మరణించారు. బుధవారం రోజు విషయం తెలుసుకున్న మక్తల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అమరచింత పట్టణ కేంద్రంలోని వారి స్వగృహంలో వెంకటేశ్వరమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రార్ధన సానుభూతి తెలియజేస్తూ ధైర్యంగా ఉండాలని తెలియజేశారు. వీరి వెంట అమరచింత మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## చట్నీలో బల్లి..ఓయూ విద్యార్థుల మండిపాటు

హైదరాబాద్: కొన్ని రోజులుగా విద్యార్థులకు ఉస్మానియా యూనివర్సిటీలో నాణ్యతలేని ఆహారం పెడుతూ అనారోగ్యం పాలు చేస్తున్నారంటూ విద్యార్థి సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఎడ్ కళాశాల హాస్టల్ లో ఇడ్లీ తింటుండగా చట్నీలో బల్లి రావడంతో విద్యార్థులు ఒక్కసారిగా భయభ్రాంతులకు గురయ్యారు. విద్యార్థులు దీంతో చీఫ్ వార్డెన్ కార్యాలయం ముందు విద్యార్థులు ఆందోళనకు దిగారు. హాస్టలే విద్యార్థులు తినే ఆహారంలో పురుగులు ఉంటున్నాయని చెబుతున్నా పట్టించుకోవట్లేదని విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులు మండిపడ్డారు. ఫిర్యాదు చేసినా ఫలితం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. లక్షలాది రూపాయలు వసూలు చేసిన యూనివర్సిటీ యాజమాన్యం నాణ్యమైన విద్య, భోజనం, అందించకుండా వేధిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కలుషిత భోజనంతో విద్యార్థులు అస్వస్థతకు గురైతే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. ఇప్పటికైనా తగూ చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు..

# నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు పట్టించుకోని అధికారులు

**– నెర్రపల్లిలో అనుమతులు లేకుండా రిసార్ట్ నిర్మాణం**



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 09(తీన్మార్ న్యూస్): పల్లెల్లో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. హెచ్ఎండీఏ నుంచి గానీ గ్రామ పంచాయతీ నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా పెద్ద ఎత్తున అక్రమ నిర్మాణం చేపడుతున్నారు. ప్రభుత్వ నిబంధనలు బేఖాతరు చేస్తూ నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలకు ప్రజాప్రతినిధులు మధ్య వర్తిత్వం వహిస్తుండడం విశేషం. ఇకపోతే కొందరు నాయకులు అక్రమ నిర్మాణ దారులకు లబ్ది చేకూరుస్తామని మరీ బేరసారాలకు దిగుతున్నారు.





ఈ క్రమంలో నిర్మాణదారుల నుంచి ప్రభుత్వ ఖజానాకు చేరాల్సిన రుసుము భారీ మొత్తంలో గండి కొడుతున్నారు. నిలువరించాల్సిన అధికార యంత్రాంగం మామూళ్ల మత్తులో జోగుతోంది. ఇలా ఇబ్రహీం పట్నం మండలం నెర్రపల్లి గ్రామం నుండి దండుమైలారం వెళ్లే దారిలో సాయి గోకుల్ వెంచర్ కి ఆనుకొని ఎలాంటి అనుమతులు లేకుండా స్విమ్మింగ్ పూల్ తో పాటు రిసార్ట్ నిర్మించడం విమర్శలకు తావిస్తోంది. పేదవాడు ఇల్లు నిర్మించుకుంటే అనుమతుల పేరుతో నానా ఇబ్బందులు పెట్టే పంచాయతీ అధికారులు ఎలాంటి అను మతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా పెద్ద ఎత్తున అక్రమ నిర్మాణం చేపడుతున్న అధికార యంత్రాంగం పట్టనట్లు వ్యవహరిస్తోంది. ఈ నిర్మాణానికి హెచ్ఎండీఏ తో పాటు గ్రామ పంచాయతీ నుంచి కూడా ఎలాంటి అనుమతులు తీసుకోలేదని అధికార యంత్రాంగం చెబుతోంది. అక్రమ నిర్మాణ దారులకు అధికార ప్రజాప్రతినిధులు అండగా నిలుస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అనుమతులు లేకుండా నిర్మిస్తున్న అక్రమ కట్టడాలకు స్థానిక ప్రజాప్రతినిధులు బేరసారాలు మాట్లాడుకుని ప్రోత్సహిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ ఖజానాకు రావాల్సిన నిధులను దారిమళ్లీస్తున్నారు. అధికార పార్టీ ప్రజాపత్రినిధుల ఒత్తిళ్లకు తలొగ్గి అధికార యంత్రాంగం చూసిచూడ నట్లు వ్యవహరిస్తుందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఈ అక్రమ నిర్మాణం పై జిల్లా ఉన్నతాధికారులు ఏ చర్యలు తీసుకుంటారో వేచి చూద్దాం.

# ఆరోగ్యాన్ని కాపాడుకొని దేశాభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలి

**– ఏ.ప్రదీప్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి**

భువనగిరి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 10(తీన్మార్ న్యూస్): ప్రతి ఒక్కరూ వ్యక్తిగత ఆరోగ్యాన్ని కాపాడుకొని, దేశాభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని రామన్నపేట మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జూనియర్ సివిల్ జడ్జి ఏ. ప్రదీప్ అన్నారు. బుధవారం రామన్నపేట ఏరియా ఆసుపత్రికి లో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆద్వర్యంలో జరిగిన ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడారు. వ్యాధి వచ్చాక చికిత్స చేయించుకోవడం కంటే వ్యాధి రాకుండా తీసుకునే జాగ్రత్తలే ముఖ్యమని ఆయన అన్నారు. కుటుంబ యజమాని అనారోగ్యంతో బాధపడుతుంటే ఆ కుటుంబం




మొత్తం ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడి పోతుందని, తద్వారా దేశ పురోభివృద్ధి కూడా జరగదని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ దురలవాట్లను విడనాడి కుటుంబ అభివృద్ధికి, దేశాభివృద్ధికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ న్యాయ విజ్ఞాన సదస్సులో రామన్నపేట ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వీరన్న, రామన్నపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండి మజీద్, సీనియర్ న్యాయవాదులు నరేందర్ రావు, జినుకుల ప్రభాకర్, ప్యానల్ అడ్వకేట్లు




మామిడి వెంకట్ రెడ్డి, డేవిడ్, స్వామి, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ జగతయ్య, మొగిలయ్య, వైద్యులు డాక్టర్ శ్వేత ప్రియాంక, డాక్టర్ మాదవా చారి, డాక్టర్ అంఖిత, డాక్టర్ లింగా యాదవ్, డాక్టర్ ముఖిత్, నర్సింగ్ సూపరింటెండెంట్ విజయలక్ష్మి, పారా లీగల్ వాలంటీర్ కొడారి వెంకటేష్, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది సాయిదీప్, వైద్య సేవలకు వచ్చిన ప్రజలు పాల్గొన్నారు.



# 'చైతన్య సేద్యం' ఆదరించండి

**సర్క్యులేషన్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించిన జూలకంటి**

హైదరాబాద్: రైతులకు చేదోడు వాదోడుగా ఉంటూ, సకాలంలో సరైన సలహాలు, సూచనలు చేస్తున్న 'చైతన్య సేద్యం రైతుల మాసపత్రిక'ను ఆదరించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. మంగళవారంనాడిక్కడి జవహర్ నగర్ తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యాలయంలో ఆ పత్రిక సర్క్యులేషన్ ప్రోగ్రామ్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యవసాయ రంగంలోని ఆధునిక మార్పులను ఎప్పటికప్పుడు అందిస్తూ చైతన్య సేద్యం రైతులకు తోడుగా ఉంటుదన్నారు. ఎన్నో వ్యయ ప్రయాసల కోర్చి చైతన్య సేద్యం మాస పత్రికను వెలువరిస్తున్నందుకు నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. తెలంగాణ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి తీగల సాగర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగ వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నాయని అన్నారు. వ్యవసాయ రంగాన్ని రక్షించుకోవాలంటే స్వామినాథన్ సిఫార్సులను అమలు చేయాలనీ, ప్రభుత్వ



విధానాల ఫలితమే రైతు ఆత్మహత్యలని తెలిపారు. రైతులు తమ సమస్యలపై సంఘటితంగా పోరాటం చేయాలని పిలుపుని చ్చారు. కార్యక్రమంలో చైతన్య సేద్యం ఎడిటర్ అరిబండి ప్రసాదరావు, తెలంగాణ రైతు సంఘం సీనియర్ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్, నాయకులు టి. కిషోర్, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ కేంద్రాలపై కొనసాగుతున్న విచారణ

హైదరాబాద్, ఏప్రిల్ 10: కేసీఆర్ ప్రభుత్వ అవినీతిపై సైలెంట్‌గా మరో విచారణ ప్రారంభమైంది. ఇప్పటికే కాళేశ్వరం నిర్మాణంలో అవినీతిపై విచారణకు రిటైర్డ్ జడ్జిని నియమించింది. తాజాగా విద్యుత్ కేంద్రాల నిర్మాణం, ఛత్తీస్‌గఢ్ ఒప్పందాల్లో అవకతవకల్ని బయటపెట్టేందుకు ప్రభుత్వం నియమించిన కమిటీ పని మొదలుపెట్టింది. గత ప్రభుత్వం కాంపిటేటివ్ బిడ్డింగ్‌కు వెళ్లకుండా నామినేషన్ల ప్రాతిపదికన పనులను కాంట్రాక్టర్లకు అప్పగించడం, ఛత్తీస్‌గఢ్ డిస్కంల నుంచి వెయ్యి మెగావాట్ల విద్యుత్ కొనుగోలు ఒప్పందంలో భారీగా అవినీతి జరిగిందన్న ఆరోపణలు ఉన్నాయి.న్యాయ విచారణ జరిపేందుకు పాట్నా హైకోర్టు రిటైర్డ్ చీఫ్ జస్టిస్ ఎల్.నరసింహారెడ్డిని 'కమిషన్ ఆఫ్ ఎంక్వైరీ'గా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇప్పటికే నియమించింది. ఈమేరకు జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి న్యాయ విచారణ ప్రారంభించారు. సమాచారం, సాక్ష్యాలు, ఆధారాలను ఎవరైనా కమిషన్ దృష్టికి తీసుకురావచ్చని విచారణ కమిటీ చైర్మన్ ప్రకటించారు.ఇక విద్యుత్ కొనుగోలు ఒప్పందం, విద్యుత్ కేంద్రాల నిర్మాణానికి సంబంధించిన టెండర్లు, పనుల అప్పగింతతో సంబంధం ఉందని కమిషన్ భావిస్తే మాజీ ముఖ్యమంత్రి, మాజీ మంత్రులను కూడా విచారణకు పిలుస్తామని జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి తెలిపారు. మొదట రిక్వెస్ట్ లెటర్స్ రాస్తామని, వాటికి స్పందించకుంటే సమన్లు పంపుతామని స్పష్టం చేశారు. ఇక మూడు విద్యుత్ ఒప్పందాలకు సంబంధించిన ఫైళ్లను ఇప్పటికే స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.గత ప్రభుత్వ హయాంలో మాజీ సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలపై ఇప్పటికే అనేక రకాల విచారణలు జరుగుతున్నాయి. సచివాలయం నిర్మాణంలో అక్రమాలు వంటివి పక్కన భారీ స్కాములపైనే కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి పెట్టారు. కాళేశ్వరం.. విద్యుత్ ఒప్పందాలు అలాంటి కోవలోకే వస్తాయి. డబ్బులతో సంబంధం లేకపోయినా.. ఫోన్ ట్యాపింగ్ అత్యంత కీలకంగా మారింది. ఆ కేసు కూడా కేసీఆర్, కేటీఆర్ మెడకు చుట్టుకోవడం ఖాయంగా కనిపిస్తోంది

## నాగర్ కర్నూలు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

**– మహిళ మృ...తి 12 మందికి తీవ్ర గాయాలు**

నాగర్ కర్నూల్: నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి: మండల కేంద్రంలో మంగళవారం అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ఉగాది పర్వదినం సందర్భంగా కర్ణాటక ప్రాంతానికి చెందిన మల్లన్న భక్తులు 13మందితో కలిసి క్రూజర్లో శ్రీశైల మల్లన్న దర్శనానికి వెళ్లారు. తిరుగు ప్రయాణంలో బిజినపల్లికి చేరుకోగానే డివైడర్ను వీరు ప్రయాణిస్తున్న వాహనం ఢీ కొట్టింది. ఈ ఘటనలో కర్ణాటక రాష్ట్రం బీజాపూర్ జిల్లా ప్రాంతానికి చెందిన వందన (45) అక్కడికక్కడే మృతి చెందగా అదే ప్రాంతానికి చెందిన మరో 12 మంది తీవ్రంగా గాయపడ్డారు. సంఘటన స్థలంలో సరైన సమయానికి పోలీసులు లేకపోవడంతో ఇతర ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ డివైడర్ అసంపూర్తితో పాటు సూచిక బోర్డులు లేకపోవడంతో ఎన్నో వాహనాలు ఢీకొని ఎందరో ప్రాణాలు పోయినా కానీ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించాల్సి ఉందని ప్రజలు కోరుతున్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు ప్రదానం

కమాన్ పూర్: పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లి లో బిట్ బిట్ అకాడమి ప్రముఖ డాన్స్ మాస్టర్ ఉపాధ్యాయులకు అవార్డులను అందజేశారు. బుధవారం రోజున పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో ఆదర్శ యుపిఎస్ పాఠశాలలోబిట్విట్ డాన్స్ దేవా కలాం మండలి వారి ఆధ్వర్యంలో పాఠశాలలోని కరస్పాండెంట్ భాస్కర్ కి ప్రిన్సిపాల్ సుజాత మేడం కి మరియు పాఠశాలలోని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయురాలు, ఉపాధ్యాయులుగా బిట్ బిట్ డాన్స్ దేవా మాస్టర్ పురస్కారాలు అందజేసిన ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం కమాన్ పూర్ మండల అధ్యక్షులు అంబటి కనకయ్య హాజరైనారు .వారు పాఠశాల యాజమాన్యాన్ని మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను చిన్నారి విద్యార్థినీ విద్యార్థులను కొనియాడారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్ దేవా డాన్స్ మాస్టర్ గురించి చాలాచక్కగా వివరిస్తూ ఎందరో కళా రంగంలో వెలుగులోకి తెచ్చిన ఘనత దేవా మాస్టర్ ది అని అన్నారు. దేవా పెద్దపల్లి జిల్లాలో విద్యార్థినీ విద్యార్థులకు డాన్స్ తో పాటు కూచిపూడి భరతనాట్యం తదితర కళా రంగాలనునేర్పుతూ వారిని ఉన్నత శిఖరానికి పంపించాలనే సంకల్పంతో ముందుకు నడుస్తున్నారని భాస్కర్ చక్కగా వివరించారు .పాఠశాల ప్రిన్సిపల్ దేవా కళాబృందం వారిని స్వాగతం పలుకుతూ లలిత కలల గురించి చాలాచక్కగా వేరుస్తూ అందులో ఒక భాగంగా దేవా మాస్టర్ ని విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయులకు వివరించారు.

# 20 తర్వాత ఇంటర్ ఫలితాలు

హైదరాబాద్, ఏప్రిల్ 10: తెలంగాణ ఇంటర్ ఫలితాలపై అప్డేట్ వచ్చింది. ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ ఫలితాలను ఒకేసారి ఏప్రిల్ 20లోగావిడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఇంటర్ జవాబు పత్రాల మూల్యాంకనం పూర్తైందని విద్యాశాఖ అధికారులు తెలిపారు. ఈ ఏడాది ఫిబ్రవరి 29 నుంచి మార్చి 19 వరకు ఇంటర్ పరీక్షలను నిర్వహించారు. ఫలితాల కోసం 9 లక్షల మంది ఇంటర్ విద్యార్థులు ఎదురుచూస్తున్నారు. పరీక్ష ఫలితాల సాంకేతిక అంశాలపై అధికారులు దృష్టిపెట్టారు. దీనికి వారం రోజుల సమయం పట్టే అవకాశం ఉందని తెలుస్తోంది. పరీక్ష రాసిన విద్యార్థులు, రాయనివాళ్లు, మాల్ ప్రాక్టీసుకు పాల్పడిన వాళ్ల సమాచారం నమోదు చేస్తారు. దీంతో పాటు వాల్యుయేషన్‌లో వచ్చిన మార్కులను ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉంది.మార్కులు ఆన్ లైన్ లో నమోదు అనంతరం...ఓఎంఆర్ షీటు కోడ్ డీకోడ్ చేసి ఫలితాలు సక్రమంగా ఉన్నాయో లేదో అధికారులు ఒకటి రెండు సార్లు చెక్ చేస్తారు. ఈ ప్రక్రియ ముగియగానే ఫలితాలను ప్రకటిస్తారు. ఈ ప్రక్రియ మొత్తం ఏప్రిల్ 21 నాటికి ముగించాలని విద్యాశాఖ అధికారులు భావిస్తున్నారు. ఉగాది తర్వాత ఇంటర్ ఫలితాల ప్రకటన తేదీపై స్పష్టత ఇవ్వనున్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో ఫలితాలను అధికారులే ప్రకటించనున్నారు.

తెలంగాణ ఇంటర్ ఫలితాలు 2024 ఎలా చెక్ చేసుకోవాలి?

S_ep 1 : టీఎస్ ఇంటర్ బోర్డు అధికారిక వెబ్‌సైట్ బిబఎతివ.ఇఃణణ.ణనీల.తిని పై క్లిక్ చేయండి.

S_ep 2 : హోమ్‌పేజీలో "ూ ఎనిబివతీ 2024 ఖీవబబీశ్రీబిబ" లింక్‌పై క్లిక్ చేయండి.

S_ep 3 : విద్యార్థి హాల్ టికెట్ నెంబర్, పుట్టిన రోజు వివరాలతో లాగిన్ చేయాలి.

S_ep 4 : విద్యార్థి ఇంటర్ ఫలితాలు స్క్రీన్ పై డిస్ ప్లే అవుతాయి.

S_ep 5 : ఫలితాలను చెక్ చేసుకుని, డౌన్‌లోడ్ చేసుకోండి. భవిష్యత్తు అవసరాల కోసం ప్రింటవుట్ తీసుకోండి.టీఎస్ టెన్త్ ఫలితాలు ఎన్నికలు ఉన్న నేపథ్యంలో ఈసారి టీఎస్ పదో తరగతి ఫలితాలు కాస్త ముందుగానే రానున్నాయి.

# చికెన్ వండుకొనగలమా.!

- ఉత్పత్తి లేక ధర పైపైకి
- రూ.300 పైగా పలుకుతున్న చికెన్ ధర
- ఉష్ణోగ్రతల కారణంగా పెంపకానికి వెనుకంజ



మల్హర్ రావు: ప్రస్తుతం చికెన్ కు ఉన్న డిమాండ్ కు తగిన విధంగా కోళ్ల ఉత్పత్తి జరగడం లేదు. మార్కెట్ లో వ్యాపారుల నుంచి ఆర్డర్ లు పెరగడంతో అందుకు అనుగుణంగా ఉత్పత్తులు లేకపోవడంతో కంపెనీలు రేట్లు పెంచుతున్నాయి. పరిశ్రమల వద్ద లైవ్ బర్డ్ ధర పెరగడంతో దాని ప్రభావం చికెన్ ధరపై పడుతోంది. నెల రోజుల క్రితం తెలంగాణ కుంభమేళాగా జరిగిన మేడారం జాతరలో కోళ్లు, చికెన్ ధరలు పెరిగాయి.జాతర తరువాత తగ్గిన చికెన్ ధరలు మళ్ళీ పెరిగాయి. నెల రోజులకు పైగా వివాహాలు, గృహ ప్రవేశాలు ఇతర శుభకార్యాలు జరుగుతుండటంతో మాంసహారాల వినియోగం బాగా పెరిగింది. మండల కేంద్రమైన తాడిచెర్లతోపాటు అన్ని గ్రామాల్లో రోజుకు సుమారుగా రోజుకు 3 నుంచి 5 క్వింటాళ్ల వరకు, శుభకార్యాల సమయంలో అదనంగా చికెన్ వినియోగం జరుగుతున్నట్లుగా అంచనా. వాడకానికి తగిన కోళ్ల ఉత్పత్తి జరగడం లేదు. ఉష్ణోగ్రతలు, గత అనుభవాల కారణాలతో కోళ్ల పెంపకం పరిశ్రమ తగ్గినట్లుగా వ్యాపారులు చెబుతున్నారు. చికెన్ వాడాకానికి తగిన ఉత్పత్తి కాకపోవడంతో ధరలు పైపైకి వెళుతున్నట్లుగా,ప్రస్తుతం చికెన్ ధర రూ.300, కిలో కోడి రూ.220 పలుకుతోంది.

పండుగలు..పెళ్లిళ్లతో..

ప్రస్తుతం హిందూ, ముస్లిం పండుగలైన ఉగాది, రంజాన్ లు ఓవైపు, మరోవైపు పెళ్లిళ్ల సీజన్ కావడంతో చికెన్ బాగా డిమాండ్ పెరిగింది. మంగళవారం ఉగాది, గురు, శుక్రవారాల్లో రంజాన్ పండుగ కావడంతో చికెన్ వ్యాపారుల నుంచి ఆర్డర్ లు బాగా పెరిగాయి. ఇదే తరుణంలో పెళ్లిళ్లు, శుభకార్యాలు ఉండటంతో ప్రతి ఇంటా పోచమ్మ, ఉప్పలమ్మ వంటి కార్యక్రమాలు నిర్వహించడంతో చికెన్ ధరలు పెరుగుతున్నాయి. మొక్కజొన్న వంటి పంటలు తగ్గడంతో దాన ధర పెరిగింది. ఇక హెచరిస్ లో కోడి పిల్లల ధర పెరిగింది. రూ.25 నుంచి రూ.30 ఉన్న కోడిపిల్ల ధర ప్రస్తుతం రూ.53 పలుకుతోంది. ఇక నిర్వహణ ఖర్చులు పెరిగాయి.

ప్రస్తుతం 42 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అవడంతో కోళ్లు తట్టుకోవు.ఉష్ణోగ్రతలు, వడగాల్పుల కాలం కావడంతో కోళ్ల పరిశ్రమకు నష్టం జరుగుతుందని భావించి నిర్వాహకులు, రైతులు కోళ్ల పెంపకానికి వెనుకంజ వేస్తున్నారు. ఉష్ణోగ్రతతో కోళ్లు చనిపోతే కోలుకోలేని దెబ్బ పడుతుందని భావిస్తున్నారు. కోళ్లు సాధారణంగా 40 రోజుల్లో 2 నుంచి 3 కిలోల బరువు పెరుగుతుంది. కానీ వేసవిలో 48 రోజులు పడుతుంది. ప్రస్తుతం ఒక కోడి పెంపకానికి రూ.125 నుంచి రూ.135 వరకు ఖర్చు అవుతుంది.కంపెనీలు ప్రస్తుతం రూ.145 వరకు విక్రయిస్తున్నాయి. దీంతో రిటైర్డ్ గా స్కిన్ లెస్ చికెన్ రూ.300 నుంచి రూ.320 వరకు విక్రయిస్తుండగా, విత్ స్కిన్ లెస్ రూ.280, లైవ్ కోడి రూ.180 వరకు విక్రయిస్తున్నారు.

# పరిశ్రమల్లో బలైపోతున్న కార్మికులు

- సేఫ్టీని విస్మరిస్తున్న పరిశ్రమలు
- అమలు కానీ కార్మిక చట్టాలు
- పర్యవేక్షణ మరిచిన అధికార యంత్రాంగం
- వెరసి తరచూ ప్రమాదాలు..




ఐడీఏబొల్లారం: కార్మికుల రక్షణ ఏర్పాట్లలో పరిశ్రమ యాజమాన్యాలు నిర్లక్ష్యం వహిస్తుండడంతో తరచూ ప్రమాదాలు సంభ వించి.. ఎంతోమంది కార్మికులు మృతి చెందుతున్నా రు. మరెంతో మంది తీవ్ర గాయాలతో చావునోట్లో నుంచి బయటపడు తున్నారు. కార్మికుల భద్రత కోసం ఎన్నో చట్టా లున్న ఎక్కడా సరిగా అమలు కావడం లేదు. దాంతో ఎక్కడి నుంచో వచ్చి ఇక్కడి పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికుల ప్రాణాలు గాల్లో కలుస్తు న్నాయి. అధికారుల పర్యవేక్షణ లేమీ నిర్వాహకులకు వరంగా మారింది. ఎప్పుడైనా ప్రమా దాలు జరిగితే నామమాత్రం పరిహారం ఇచ్చి చేతులు దులు పేసుకుంటున్నారనే విమర్శలూ పెద్దఎత్తున విని పిస్తున్నా యి. ఇక కొన్ని పరిశ్రమల్లో ఏమాత్రం అనుభవం లేని కార్మికు లతో పనులు చేయిం చుకుంటూ సొమ్ము చేసు కుంటున్నా రు. దీంతో ప్రమాదాలు జరగడం, కార్మికులు వృత్యుఒడికీ చేరడం సాధారణ విషయంగా మారిపోయింది. తమ ప్రాంతంలో సరైన ఉపాధి లేకపోవడంతో ఇతర రాష్ట్రాల నుంచి కార్మికులు బొల్లారం పారిశ్రామిక వాడలోని వివిధ పరిశ్రమల్లో పనిచేసేందుకు వస్తున్నారు. బొల్లారంలో ముఖ్యంగా రసాయన పరిశ్రమలు, ప్లాస్టిక్, ఇంజనీరింగ్, ఐరన్, గ్రానైట్ తదితర పరిశ్రమలు ఉండడంతో వందలాది మంది ఉపాధి పొందుతు న్నారు. అయితే చాలామట్టుకు పరిశ్రమల్లో భద్రతా చర్యలను తీసుకోవడంలో యాజ మాన్యం నిర్లక్ష్యం వహిస్తున్నది. దాంతో ప్రమాదాలు జరిగిన పుడు ప్రాణనష్టం కూడా పరిపాటే అయింది. పొట్టకూటి కోసం వచ్చిన వారు ప్రమాదాలకు బలైపోతున్నారు. పరిశ్రమల్లో తరచూ తనిఖీలు చేసి కార్మికుల భద్రత కోసం చర్యలు తీసుకోవాల్సిన సంబంధిత అధికారులు ఎక్కడా కనిపించడం లేదు. దాంతో కార్మికుల కోసం కనీసం భద్రతా ప్రమాణాలను పరిశ్రమలు పాటించడం లేదు. యంత్రాల వద్ద పనిచేసే కార్మికులకు కూడా రక్షణ పరికరాలను సైతం సమకూ ర్చడం లేదు.మరోపక్క అనుభవం ఉన్న కార్మికులను విధుల్లో పెట్టు కుంటే ఎక్కువ వేతనాలు ఇవ్వాల్సి వస్తుందనే దురుద్దేశంతో ఏమాత్రం అనుభవ లేని కార్మికులను పనిలో పెట్టుకోవడంతో ప్రమాదాలు జరిగి మృతి చెందుతున్నారు. కార్మికులకు రక్షణ పరికరాలను ఇవ్వకపోవడం యంత్రాల పనితీరుపై అవగాహన లేకపోవడంతో.. ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాలు కోల్పోతు న్నారు. ఎంతోమంది శరీర అవయవాలు కోల్పోయి అవిటివారిగా కూడా మారుతు న్నారు. కాగా ప్రమాద విషయాలను చాలావరకు సంబంధిత పరిశ్రమల యాజమాన్యాలు ఏమాత్రం బయటకు పొక్క నీయడం లేదు. బాధితులకు ఎంతోకొంత ముట్ట జెప్పి చేతులు దులెపేసుకుంటు న్నారని స్థానికంగా పెద్దఎత్తున విమర్శలు వినిపిస్తున్నాయి.

# గడిచిన ఆనవాళ్లు దిశానిర్దేశం చేస్తాయి

- మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు



కల్చరల్: చరిత్రను వాస్తవిక దృష్టితో చూడాలి.. గగిచిన ఆనవాళు వర్తమానంలో దిశా నిర్దేశం చేస్తాయని మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు అన్నారు. బ్రిటిష్ వారు మనకు ఇచ్చిపోయిన బానిస చరిత్రనే ఇప్పటి వరకు బోధించారన్నారు. చరిత్రను ఎవరి దృక్పథంలో వారు వ్యాఖ్యానించుకునే శాస్త్రీయత ఉండాలని అన్నారు. ''జస్టిస్ ఆవుల సాంబశివరావు పురస్కారాలు 2023''కు గాను ప్రసిద్ధ చరిత్ర పరిశోధకులు ఆచార్య వకులాభరణం రామకృష్ణకు, 2024కు గాను మనసు ఫౌండేషన్ స్థాపకులు మన్నం వెంకట రాయుడుకు హైదరాబాద్‌లోని తెలుగు విశ్వవిద్యాలయంలో ఎన్‌టీఆర్ కళా వేదికపై వెంకయ్య నాయుడు పురస్కారాలు ప్రదానం చేసి మాట్లాడారు. ఆవుల సాంబశివరావు నిబద్ధత, నిజాయితీ కలిగిన న్యాయమూర్తిగా పేరు పొందారన్నారు. ఆయన నిరాడంబర వ్యక్తిత్వం, తెలుగు భాష సంస్కృతి పట్ల గౌరవం కలవారని చెప్పారు. తెలుగు భాష సంస్కృతి పట్ల యువతలో ఆసక్తి తగ్గుతోందని, నూతన విద్యా విధానం మాతృభాషలో విద్య బోధనకు సముచిత స్థానం ఇచ్చిందని తెలిపారు. ఆంధ్రుల చరిత్రపై లోతైన అధ్యయనం జరిగి సమగ్రంగా రావల్సి ఉందన్నారు. పురస్కార గ్రహీతల్లో ఒకరు చరిత్ర పరిశోధకులు కాగా, మరొకరు తెలుగు భాషా ప్రేమికులు అని అభినందించారు. తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య కిషన్‌రావు మాట్లాడుతూ.. ఆవుల సాంబశివరావు నిబద్ధత కలిగిన మానవతామూర్తి అన్నారు. మాజీ ఉపాధ్యక్షులు ఆచార్య ఆవుల మంజులత మాట్లాడుతూ.. తెలుగులో తీర్పులు లోకాయుక్తగా తమ తండ్రి ఆవుల సాంబశివరావు ఉన్న సమయంలో ఇచ్చారని చెప్పారు. ప్రస్తుతం పాలకుల విధానాల వల్ల తెలుగే కాదు మరే భాషా సరిగా రాని పరిస్థితి ఏర్పడిందని, భవిష్యత్‌లో అంతరించి పోతున్న భాషల్లో తెలుగు కూడా చేరుతుందన్న ఆందోళన ఉందన్నారు. ఎంతో విజ్ఞాన విషయాలు తెలుగు భాషలో ఉన్నాయని తమ తండ్రి సాంబశివరావు చెప్పేవారని గుర్తు చేశారు. పురస్కార గ్రహీత ఆచార్య వకులాభరణం రామకృష్ణ మాట్లాడుతూ.. భాషా సంస్కృతులు ప్రజల ఆదరణతోనే నిలుస్తాయని, తెలుగు భాష నేర్చుకున్న వారికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఉంటే.. భాష పది కాలల పాటు ఉంటుందని చెప్పారు. మరొక పురస్కార గ్రహీత వెంకట రాయుడు.. మనసు ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు వివరించారు. రిజిస్ట్రార్ ఆచార్య భట్టు రమేష్ స్వాగతం పలికిన కార్యక్రమానికి రెడ్డి శ్యామల వ్యాఖ్యానం చేశారు.

# సస్పెన్షలో ఇద్దరు బెజ్జంకి టీఏలు..

బెజ్జంకి : ఎన్నికల ప్రవర్తన నయమావళిని ఉల్లంఘిస్తూ ఓ రాజకీయ పార్టీ కార్యక్రమంలో పాల్గొన్న 106 మంది ఉద్యోగులపై వేటు వేస్తూ జిల్లా పరిపాలనాధికారి మిక్కిలినేని మనుచౌదరి ఉత్తర్వులు జారీ చేసిన విషయం విధితమే.

వేటు పడిన 106 మంది ఉద్యోగుల్లో బెజ్జంకి మండలానికి చెందిన ఇద్దరు టీఏలు జహంగీర్, శ్రీనివాస్ ఉన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామి రెడ్డి ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించి జిల్లాలోని సెర్ప్, ఈజీఎస్ ఉద్యోగులతో సమావేశమయ్యారనే ఫిర్యాదు మేరకు ఉద్యోగులపై వేటు పడింది.

# విస్తరిస్తున్న తప్పుడు సమాచారం

- మతం మనిషిని ఉన్మాదిని చేయకూడదు : భారత జాతీయ వాదం, మతోన్మాద ప్రమాదం పుస్తకావిష్కరణలో జస్టిస్ బి చంద్రకుమార్



హైదరాబాద్: వాస్తవాలను వక్రీకరించి, నిజాలను పాతరేసి, తప్పుడు సమాచారం దేశంలో నేడు విస్తారంగా విస్తరిస్తున్నదని జస్టిస్ బి చంద్రకుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఎస్వీకే ఆధ్వర్యంలో' భారత జాతీయ వాదం, మతోన్మాదం', 'అలనాటి సినీ నాటకరంగ ప్రముఖుల సంకలనం' పుస్తకాలను చంద్రకుమార్ అవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ పుస్తకాలు రెండూ భిన్న దృక్పథాలు కలిగినవన్నారు. సమాజానికి దశ, దిశను చూపుతున్నాయని చెప్పారు. నేటి సమాజంలో విలువలకు వలవలూడదీస్తున్న తరుణంలో ఆ పుస్తకాలనుంచి తగిన కర్తవ్యాలను తీసుకోవచ్చున్నారు. ముఖ్యంగా భారత జాతీయ వాదం, మతోన్మాదం అనే గ్రంథం చారిత్రాత్మకమైందన్నారు. చరిత్రలో జరిగిన సత్యాలను అద్దంలో చూపినట్టుగా రచయిత కండ్లకు కట్టినట్టుగా చూపించారని చెప్పారు. చారిత్రక అంశాలను ఉన్నవి ఉన్నట్టుగా చూపించటం ధైర్యంతో కూడుకున్న అంశంగా మారిందన్నారు. వాస్తవాలు మాట్లాడినా, రాసినా పాలకులు భరించలేని దుస్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అయినా.. నిజాన్ని బంధించటం సాధ్యం కాదని ఆ పుస్తకమే చెబుతుందన్నారు. ఎంతో మంది పాత తరం సినీ రంగ ప్రముఖుల జీవిత విశేషాలతో పుస్తకాన్ని సంకలనం చేయటం వ్యయ ప్రయాసలతో కూడుకున్నదన్నారు. నిజానికి..దీన్ని ప్రభుత్వమే ముద్రించాలన్నారు. కళాకారులను ఆదుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. భారత జాతీయ వాదం, మతోన్మాదం పుస్తకాన్ని తెలుగులోకి అనువాదకులు, ఎస్వీకే మేనిజింగ్ ట్రస్ట్ కార్యదర్శి ఎస్ వినరుకుమార్ మాట్లాడుతూ పుస్తక రచయిత రాంపునియాని చారిత్ర వాస్తవాలను బయటపెడుతూ అనేక రచనలు చేశారన్నారు. నిజాలను అంగీకరించని ఉన్మాదులు ఆయన్ను బెదిరిస్తున్నారని చెప్పారు. ఇప్పటికే కల్బుర్గీ, గౌరీ లంకేశ్, గోవింద్ పన్సారేలాంటి వారిని హత్య చేసిన ఉన్మాదులు.. తన లాంటి వారికి హాని తలపెట్టరని అనుకోవాల్సిన అవసరం లేదన్నారు. పత్రికా స్వేచ్ఛ అంతరించిపోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. దాశరథి థియేటర్‌లో జరిగిన కార్యక్రమంలో అక్కిరాజు సుందరరామకృష్ణ, ఏవీ రమణమూర్తి, సూరిబాబు, విజయదుర్గ, జీడికుంట వెంకట్రాములు తదితరులు హాస్య కథలు, వ్యంగోక్తులు, పద్యాలు చదివి వినిపించారు. కార్యక్రమానికి బీడీఎల్ సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముందుకు సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని జస్టిస్ చంద్రకుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వినరుకుమార్‌తో పాటు జి బుచ్చి రెడ్డి, బాలోత్సవాలకమిటీ నాయకులు సుజావతితదితరులు పాల్గొన్నారు.

# కూల్ డ్రింక్స్‌ను నిషేధించాలి

- పండ్ల రసాలు, కొబ్బరి నీళ్లు తాగాలి : మాజీ వీసీ ప్రొ. ఎస్వీ సత్యనారాయణ, జేవీవీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొ. కోయ వెంకటేశ్వర్లు




దేశ ప్రజల అనారోగ్యానికి కారణమవుతున్న శీతల పానీయాలను నిషేధించాలని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం మాజీ వీసీ ప్రొఫెసర్ ఎస్వీ సత్యనారాయణ, జేవీవీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోయ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ప్రజలు కూడా ఎవరికి వారే హానికరమైన కూల్ డ్రింక్స్‌ను బహిష్కరించాలని సూచించారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం జనవిజ్ఞాన వేదిక (జేవీవీ) హైదరాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ ఎన్‌సీసీ గేటు వద్ద ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్వీ సత్య నారాయణ మాట్లాడుతూ.. దేశ ప్రజల ఆరోగ్యానికి శీతల పానీయాల రూపంలో పెనుముప్పు పొంచి ఉందన్నారు.

పురుగుల మందుల తయారీలో వాడే రసాయనాలతో కూల్ డ్రింక్స్ తయారు చేస్తున్నారని చెప్పారు. వాటిని తాగితే ప్రజల ఆరోగ్యం పాడవుతుందన్నారు. గ్రామాల్లోనూ తాగునీరు లేకున్నా శీతల పానీయాలు మాత్రం పుష్కలంగా దొరుకుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

డబ్బులు చెల్లించి మరీ అనారోగ్యాన్ని కొనితెచ్చుకుంటున్నామని వాపోయారు. కూల్ డ్రింక్స్ కన్నా ప్రకృతి సిద్ధ పానీయాలు ఎంతో మేలన్నారు. ప్రతి ఒక్కరూ కూల్ డ్రింక్స్ కాకుండా సహజ పానీయాలైన కొబ్బరి నీళ్లు, చెరుకజ్యూ, నిమ్మ, పండ్ల రసాలు తాగడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు. అందరూ కలిసి ఒకచోట చేరి పండుగలు జరుపుకోవడం వల్ల మానవ సంబంధాలు మెరుగుపడతాయని చెప్పారు. నేటి ఆధునిక సమాజంలో మానవ సంబంధాలు కనుమరుగవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. టెక్నాలజీ పెరిగి ప్రపంచమంతా కుగ్రామంగా మారినా ప్రజలు మాత్రం ఒంటరి వారయ్యారని, సెల్ ఫోన్స్ మనుషులను ఏకాకిలను చేస్తున్నాయని చెప్పారు.జేవీవీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొ.కోయ వెంకటేశ్వర రావు మాట్లాడుతూ.. కూల్ డ్రింక్స్ వల్ల ఎలాంటి ఉపయోగాలూ లేవన్నారు. కూల్ డ్రింక్స్ పేరుతో కంపెనీలు వేల కోట్ల వ్యాపారాన్ని చేస్తున్నాయని, కానీ ప్రజల ఆరోగ్యాన్ని పట్టించుకోవడం లేదన్నారు. లాభాలు పెంచుకునేందుకు కంపెనీలు సినిమా తారలతో వ్యాపార ప్రకటనలు ఇచ్చి అసత్య ప్రచారాలు ముమ్మరం చేస్తున్నాయని తెలిపారు. కోలా కంపెనీలకు లాభాలు తప్ప ప్రజల ఆరోగ్యం పట్టదన్నారు.

అలాగే దేశంలో నీటిని ఈ కంపెనీలు విచ్చలవిడిగా వినియోగించుకుంటూ నీటి ఎద్దడికి కారణం అవుతున్నాయని చెప్పారు. మన దేశంలో కూల్ డ్రింక్స్‌లో అధిక శాతం ఫెర్టీసైడ్స్ కలుపుతున్నారని తెలిపారు. కొన్ని సంవత్సరాలుగా జేవీవీ ఇలా కూల్ డ్రింక్స్ అనర్థాలపై అవగాహన కల్పిస్తూ.. ఉగాది రోజున పచ్చడిని పంపిణీ చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జేవీవీ రవ్ పురస్కరించుకుని మంగళవారం జనవిజ్ఞాన వేదిక (జేవీవీ) హైదరాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ ఎన్‌సీసీ గేటు వద్ద ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్వీ సత్యనారాయణ మాట్లాడుతూ.. దేశ ప్రజల ఆరోగ్యానికి శీతల పానీయాల రూపంలో పెనుముప్పు పొంచి ఉందన్నారు. పురుగుల మందుల తయారీలో వాడే రసాయనాలతో కూల్ డ్రింక్స్ తయారు చేస్తున్నారని చెప్పారు.

వాటిని తాగితే ప్రజల ఆరోగ్యం పాడవుతుందన్నారు. గ్రామాల్లోనూ తాగునీరు లేకున్నా శీతల పానీయాలు మాత్రం పుష్కలంగా దొరుకు తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. డబ్బులు చెల్లించి మరీ అనారోగ్యాన్ని కొనితెచ్చు కుంటు న్నామని వాపోయారు. కూల్ డ్రింక్స్ కన్నా ప్రకృతి సిద్ధ పానీయాలు ఎంతో మేలన్నారు. ప్రతి ఒక్కరూ కూల్ డ్రింక్స్ కాకుండా సహజ పానీయాలైన కొబ్బరి నీళ్లు, చెరుక

# నీటి నిల్వలపై శ్వేతపత్రం ఇవ్వాలి

- సాగునీటిని తక్షణమే విడుదల చేయండి : సీఎం రేవంత్‌కు సీపీఐ (ఎం) లేఖ
- కాళేశ్వరంపై సూచనలు స్వీకరించి, అఖిలపక్షం ముందుంచాలని విజ్ఞప్తి



హైదరాబాద్: రాష్ట్రంలో ప్రస్తుతం పంటలెండిపోతున్నాయని సీపీఐ (ఎం) ఆందోళన వ్యక్తం చేసింది. ఫలితంగా రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేసింది. వారిని తక్షణం ఆదుకునేందుకు వీలుగా శ్రీరాం సాగర్, మానేరు, మల్లన్న సాగర్ తదితర జలాశయాల్లోని నీటి నిల్వలకు సంబంధించిన పూర్తి వివరాలతో శ్వేతపత్రాన్ని ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరింది. తద్వారా సాగునీటి విడుదలకు ఉన్న అవకాశాలను స్పష్టం చేయాలని విజ్ఞప్తి చేసింది.

నీటిని విడుదల చేయటం ద్వారా కాపాడగలిగిన మేరకు పంటలను కాపాడాలని సూచించింది. మిగిలిన వాటికి నష్టపరిహారం చెల్లించాలని విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య, జూలకంటి రంగారెడ్డి, జి.నాగయ్య, టి.సాగర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంగళవారం లేఖ రాశారు.

సోమవారం తమ పార్టీ ఆధ్వర్యంలో మేడిగడ్డ, అన్నారం బ్యారేజీలను సందర్శించామని వారు లేఖలో పేర్కొన్నారు. మేడిగడ్డలో కుంగిన పిల్లర్లు రోజురోజుకూ మరింత కుంగుతున్నాయని తెలిపారు. వర్షాలు పడితే అవి మరింత వేగంగా కుంగిపోయే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు. అన్నారం బ్యారేజీలో బుంగ ఏర్పడిన చోట తాత్కాలికంగా పూడ్చినప్పటికీ ప్రమాదం పొంచి ఉందని హెచ్చరించారు. దీనిపై న్యాయవిచారణ జరిపి బాధ్యులపైన చర్యలు తీసుకోవాలని కోరారు. గత ప్రభుత్వం కమీషన్ల కోసం ప్రయివేటు కాంట్రాక్టర్లతో కుమ్మక్కయిన ఫలితంగానే ఇలాంటి పరిణామాలు సంభవించాయని తెలిపారు. కాళేశ్వరం పేరుతో రీడిజైన్ చేసిన ప్రాజెక్టు భవిష్యత్ గురించి నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సూచనలు, ఇతర నిపుణుల అభిప్రాయాలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

వాటిని అఖిలపక్షం ముందుంచాలంటూ కోరారు. గత ప్రభుత్వం న కాలంలో వ్యవసాయ ప్రణాళికను రూపొందించకపోవటంతోపాటు ప్రస్తుత కాంగ్రెస్ సర్కారు కూడా కంటింజెన్సీ ప్రణాళికను రూపొందించకపోవటంతో సమస్య మరింత తీవ్రమైందని పేర్కొన్నారు. ఫలితంగా రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని వాపోయారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రిగా స్వయంగా జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని వారు రేవంత్‌రెడ్డిని కోరారు.

# ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడడమే ప్రభుత్వ లక్ష్యం

**– మజ్జిగ కేంద్రాన్ని ప్రారంభించిన రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**



మల్హార్ రావు: ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూడటమే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర ఐటి,పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీదర్ బాబు అన్నారు. మంథని మున్సిపల్ చైర్మన్ పెంద్రి రమా సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మజ్జిగ కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా దుద్దిళ్ల మాట్లాడారు వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని రాష్ట్రంలో తాగునీటి సమస్యలను.అధిగమించడానికి రాష్ట్ర ప్రభుత్వంతో పాటు ప్రజలు సహకరించాలని, రానున్న వేసవి కాలంలో ఎండ తీవ్రత మరింత పెరగనున్న నేపథ్యంలో ప్రతి నీటి చుక్కను వృధా కాకుండా వాడుకోవాలని సూచించారు. తమ ప్రభుత్వం ఏర్పడి మూడు నెలలు అయినప్పటికీ త్రాగునీటికి,వ్యవసాయానికి సంబంధించిన ఇబ్బందులను పరిష్కరించడానికి ఇరిగేషన్ అధికారులతో తమ మంత్రులు అధికారులు సమీక్షలు నిర్వహిస్తున్నారని పూర్తిస్థాయిలో వేసవిలో ఏర్పడే సమస్యలను అధిగమించడానికి అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మంథని లో సైతం రానున్న రోజుల్లో తాగునీటి కి సమస్య ఏర్పడకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తాగునీటికి సంబంధించిన ఫిల్టర్ బెడ్ ను సైతం పునరుద్ధరిస్తామని, ప్రజలకు ఏమైనా అసౌకర్యాలు ఉంటే మున్సిపల్ చైర్మన్,అధికారుల దృష్టికి తీసుకురావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో సీతక్క సేవలు అభినందనీయం

**– బీరెల్లి మాజీ సర్పంచ్, జిల్లా నాయకులు బెజ్జూరి శ్రీనివాస్**

**– మంత్రి సీతక్కకు ఉగాది శుభాకాంక్షలు**



తాడ్వాయి: పేద బడుగు బలహీన వర్గాల అణగారిన వర్గాల ప్రజలకు రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ- శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క సేవలు అభినందినీయమని, బీరెల్లి మాజీ సర్పంచ్, ములుగు జిల్లా కాంగ్రెస్ నాయకులు బెజ్జూరి శ్రీనివాస్ అన్నారు. సోమవారం నవతెలంగాణ తో మాట్లాడుతూ మొదట మంత్రి సీతక్కకు బీరెల్లి గ్రామ ప్రజలందరి, ములుగు జిల్లా ప్రజలందరి తరపున ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ అణగారిన ప్రజలు చైతన్యం కోసం రాజకీయాల్లో చేరడానికి ముందు 15 ఏళు గా నక్సలైట్ గా అజ్ఞాతవాసం గడిపిన మాజీ నక్సలైట్ నాయకురాలు ధనసరి అనసూయ అలియాస్ సీతక్క అని అన్నారు. మారు 15 ఏళ్ల పాటు నక్సలైట్ ఉద్యమంలో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాటం చేశారని,

అనంతరం రాజకీయాల్లోకి వచ్చి ఎమ్మెల్యేగా మంత్రిగా అంచలంచలుగా ఎదిగారని కొనియాడారు. మంత్రి సీతక్క బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం సేవ చేయాలని రాష్ట్ర, దేశ స్థాయిలోనే ఆమె రాజకీయాల్లో అందిపించుకోవాలని కోరారు. కరోనా సమయంలో ఆమె సేవలు అభినందనీయమని కొనియాడారు. ఆమె విశేష సేవలు దేశస్థాయిలో అవసరమని తెలిపారు.

# చేనేత కార్మికులకు మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక హామీ



హైదరాబాద్ : రాష్ట్రంలో చేనేత కార్మికులను ఆదుకున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే అని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం సిరిసిల్లలో పర్యటించిన పొన్నం అక్కడ మీడియాతో మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వం చేనేత బోర్డును రద్దు చేసిందని గుర్తుచేశారు. బండి సంజయ్ ఎంపీగా ఉండి తెలంగాణకు, కరీంనగర్‌కు చేసిందేమీ లేదని విమర్శించారు. తామే చేనేత ఉత్పత్తులను కొనుగోలు చేసేలా జీవో తీసుకొచ్చామని తెలిపారు. నేతన్నల బకాయిలను విడుదల చేసే బాధ్యత తనదే అని భరోసా ఇచ్చారు. నేతన్నలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్?హయాంలో చేనేతలకు ఇచ్చిన ఆర్డర్ల కంటే ఎక్కువ ఇస్తామని, నేతన్నలకు పని కల్పించే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని పొన్నం తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.7 లక్షల కోట్లు అప్పులు చేసిందని, అయినా సంక్షేమ పథకాలు ఆపలేదని పేర్కొన్నారు. నాలుగు నెలల్లో సిరిసిల్ల నేతన్నలకు రూ.120 కోట్ల ఆర్డర్లు ఇచ్చామనిచెప్పారు. చేనేతల సంక్షేమం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కొందరు చేనేత కార్మికులను రెచ్చగొడు తున్నారని,శవాల పేరుమీద రాజకీయాలు చేయకండని హెచ్చరించారు.

# కాంగ్రెస్ పార్టీ మత రాజకీయాలు చేయదు



సిద్దిపేట: కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు కూడా మత రాజకీయాలు చేయదని, అలాంటి దానిని కూడా ప్రోత్సహించదని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆత్తు ఇమామ్ అన్నారు. మంగళవారం సిద్ధిపేటలో ఆయన్ మాట్లాడుతూ రంజాన్ వేడుకలను ఈద్గా మైదానం లో ఎప్పటిలాగే నిర్వహించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి తంజీంతో ఎలాంటి సంబంధం లేదన్నారు. కొందరు తంజీం నాయకులు కావాలని కాంగ్రెస్ పార్టీపై బద్నాం చేయడానికి పనిచేస్తున్నారని అన్నారు. తంజీం పై కోర్టు ఇచ్చిన తీర్పు దానిని మేము స్వాగ తిస్తామన్నారు. కొందరు తంజీం నాయకులు రెండు వర్గాలుగా విడిపోయి పెత్తనం కోసం కొట్లాడుకోవడం సిగ్గుచేటుగా ఉందన్నారు. వారి స్వార్థం కోసం పనిచేస్తు న్నారని, అలాంటి వారిని తంజీమ్ నుంచి శాశ్వతంగా దూరంగా ఉంచాలని అన్నారు. గత 40 సంవత్సరాల నుండి ఈద్గాలో నమాజ్ చదివిస్తున్న పెద్దలనే కొనసాగించాలని, సెలక్షన్ కి ఎలక్షన్ కి ఏదైనా గొడవలు ఉంటే పండుగ తర్వాత పరిష్కరించుకోవాలని సూచించారు. పండుగ నమాజ్ వాతావరణాన్ని వివాదాల్లోకి గురి చేసేవారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గయాజుద్దీన్, ఎన్ ఎస్ యు ఐ సిద్దిపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రశాద్ తదితరులు పాల్గొన్నారు.

# చివరి దశలో పంటలెండుతున్నారు..

**– ఎస్సారెస్పీ నీటిని విడుదల చేసి ఆదుకోవాలి : రైతుల రాస్తారోకో**




చొప్పదండి: చివరి దశలో నీళ్లు లేక పంటలు ఎండిపోతున్నాయి.. వెంటనే ఎస్ఆర్ఎస్పీ ప్రధాన కాలువ నుంచి డీ-86, డీ-87 కాలువకు నీటిని విడుదల చేయాలని రైతులు డిమాండ్ చేశారు. కరీంనగర్ జిల్లా చొప్పదండి మండల కేంద్రం సమీపంలోని డీ-87 కాలువ వద్ద ప్రధాన రహదారిపై కొలిమికుంట, చాకుంటా, వెదురుగట్ట, చొప్పదండి గ్రామాల రైతులు సోమవారం రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. వరి, మొక్కజొన్న పంటలు చివరి దశలో నీళు లేక ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు గత సంవత్సరం ఏప్రిల్ 20వ తేదీ వరకు ఎస్సారెస్పీ నీళ్లు వచ్చాయన్నారు. ఈ ఏడాది అధికారులు నీళ్లు విడుదల చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం చివరి దశలో ఉన్న పంట పొలాలను కాపాడేందుకు ఉన్నతాధికారులు స్పందించి.. చివరి మడి వరకు ఎస్ఆర్ఎస్పీ మెయిన్ కెనాల్ నుంచి నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న చొప్పదండి ఎస్ఐ ఉపేంద్రచారి అక్కడికి చేరుకొని రైతులతో మాట్లాడే ప్రయత్నం చేయగా.. ఎమ్మెల్యే, కలెక్టర్ రావాలని నినాదాలు చేశారు. ఎస్ఐ రైతులతో మాట్లాడి ఆందోళన విరమింపజేశారు.

# సారు పిలిచాడని పోతే.. సస్పెండయ్యారు

**– ప్రభుత్వ ఉద్యోగులతో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి రహస్య సమావేశం**

**– ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని చర్యలు**

**– 106 మంది ప్రభుత్వ ఉద్యోగులను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు**



సిద్దిపేట కలెక్టరేట్: సార్ పిలిచాడని సమావేశానికి పోతే.. 106 మంది ప్రభుత్వ ఉద్యోగులు సస్పెండ్‌కు గురయ్యారు. ఈ వార్త ప్రస్తుతం సిద్దిపేట జిల్లాలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నది. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. సిద్దిపేటలో ఐదేండ్లకు పైగా కలెక్టర్‌గా పనిచేసిన వెంకట్రామిరెడ్డి ప్రస్తుతం బీఆర్ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న విషయం విదితమే. ఎన్నికల ప్రచార సన్నాహాల్లో భాగంగా.. సిద్దిపేట జిల్లాకు చెందిన కొంతమంది అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులతో పట్టణంలోని రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో ఇటీవల ఆయన రహస్యంగా సమావేశమయ్యారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో ప్రచారంలోగానీ, సమావేశాల్లోగానీ ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొనకూడదు .. కానీ గతంలో జిల్లాలో పనిచేసిన పెద్ద సారు పిలిచాడని.. ఎన్నికల సమావేశాలకు పోవద్దని తెలిసి కూడా సారుపై గౌరవంతో ప్రభుత్వ ఉద్యోగులు వెళ్లారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు.. అనుమతులు లేకుండా, రహస్యంగా ప్రభుత్వ ఉద్యోగులతో ఎంపీ అభ్యర్థి సమావేశం నిర్వహించారని ఎన్నికల అధికారులకు సమాచారం అందించారు. ఉద్యోగులు పారిపోకుండా గేటుకు తాళం కూడా వేశారు. విషయం తెలుసుకున్న ఉద్యోగులు కొంతమంది గేటు దూకి పారిపోయారు. ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ అక్కడికి వచ్చి పరిశీలించారు. కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదు మేరకు సీసీ ఫుటేజ్‌లను పరిశీలించారు. అంతేకాకుండా, వారిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు కలెక్టర్‌ను కలిశారు. దాంతో 106 మంది ప్రభుత్వ ఉద్యోగులను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. సారు పిలిచాడని ఆయనపై గౌరవంతో సమావేశానికి పోతే సస్పెండ్ అయ్యామని ఉద్యోగులు ఆవేదన చెందుతున్నారు.

సస్పెండ్ అయిన వారు..

సస్పెండ్ అయిన వారిలో సెర్ఫ్ ఉద్యోగులు 38 మంది.. వారిలో ఏపీఎంలు-14, సీసీలు-18, వీవోఏలు-4, సిఓ-1, సిబి ఆడిటర్స్-1, అలాగే 68 మంది ఈజీఎస్ ఉద్యోగుల్లో ఏపీవోలు-4, ఈసీలు -7, టిఏలు-38, సిఓలు-18, ఎఫ్ఏ-1 ఉన్నారు.

# వచ్చే ఐద్రోజులు తేలికపాటి నుంచి మోస్తరు వానలు

**– రాష్ట్రంలో తగ్గిన ఉష్ణోగ్రతలు..చల్లబడ్డ వాతావరణం**



హైదరాబాద్: రాష్ట్రంలో వచ్చే ఐద్రోజుల పాటు ఉత్తర తెలంగాణ జిల్లాల్లో తేలిక పాటి నుంచి మోస్తరు వానలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. వాతావరణం ఒక్కసారి గా చల్లబడటంతో ఉష్ణోగ్రతలు భారీగా తగ్గాయి. మంగళవారం రాష్ట్రంలో మెదక్, నిర్మల్, ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడా వర్షం కురిసింది. మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కళ్లకల్‌లో అత్యధికంగా 1.05 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. మహబూబ్‌నగర్ జిల్లా వద్దేమానులో అత్యధికంగా 40.9 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. ఉమ్మడి ఖమ్మం, మహబూబ్‌నగర్, నల్లగొండ జిల్లాల పరిధిలో మాత్రం 40 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోద య్యాయి. వచ్చే మూడు రోజుల పాటు గరిష్ట ఉష్ణోగ్రతలు మరో రెండు, మూడు డిగ్రీల మేర తగ్గే అవకాశాలున్నాయి. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనూ వచ్చే 48 గంటల పాటు ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుందనీ, గరిష్ట ఉష్ణోగ్రతలు 37 డిగ్రీల వరకు నమోదయ్యే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

# రైతులకు ఇబ్బందులు రానియ్యం

**– గజ్వేల్ రైతులకు మంత్రి కోమటిరెడ్డి హామీ**

**– ఆర్ఆర్ఆర్ అలైన్‌మెంటు**

**– మార్చాలంటూ బాధితుల మొర**



హైదరాబాద్: రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణంలో రైతులకు ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు చేపట్టినట్టు రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆర్ఆర్ఆర్‌లో భూములు కోల్పోతున్న గజ్వేల్ నియోజకవర్గంలోని ఆయా గ్రామాలకు చెందిన దాదాపు 500 మంది రైతులు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని బంజారాహిల్స్‌లోని ఆయన నివాసంలో కలిశారు. పీర్లపల్లి, ఇటిక్యాల, లింగారెడ్డిపల్లి, ఆలీరాజ్‌పేట్, నర్సన్నపేట, చేబర్తి, పాతూరు, మక్తామాసాన్‌పల్లి, సామలపల్లి, నెంటూర్, బంగ్లవెంకటాపూర్, బేగంపేట్, ఎల్కంటి గ్రామాలకు చెందిన రైతులకు ఇటీవల ఆర్ఆర్ఆర్ నిర్మాణ భూసేకరణకు నోటీసులు వచ్చాయన్నారు. అయితే తాము ఇప్పటికే మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్ ప్రాజెక్టుల నిర్మాణాలతో భూనిర్వాసితులం అయ్యామని తెలిపారు. మళ్లీ తమకు మిగిలిన కొద్దిపాటి భూములు ఆర్ఆర్ఆర్‌లో పోతే తాము జీవనాధారం కోల్పోతామంటూ బాధితులు మంత్రి దష్టికి తీసుకువచ్చారు. మా పరిస్థితిని మానవతా ధక్పథంతో పరిశీలించి ఆర్ఆర్ఆర్ అలైన్‌మెంట్ మార్చేందుకు చొరవచూపాలని మంత్రి కోమటిరెడ్డిని కోరారు. రైతులతో సుదీర్ఘంగా మాట్లాడిన మంత్రి వారి సాధకబాధకాలను తెలుసుకుని, తాను ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డితో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామన్నారు. ఆందోళన చెందవద్దని రైతులకు ధైర్యం చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ తప్పిదాల వలన రాష్ట్ర భవిష్యత్తును మార్చే ఆర్ఆర్ఆర్ నిర్మాణానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. గత ప్రభుత్వంలా ఒంటెద్దు పోకడలు పోకుండా.. ప్రజాస్వామ్యయుతంగా రైతుల సమస్యలను తీర్చుతూనే రాష్ట్ర అభివద్ధికి పాటుపడతామని చెప్పారు.

# ఉచిత చేప,రొయ్య పిల్లలకు సొసైటీల ఖాతాలో నగదు జమ చేయాలి

**– టెండర్ల పంపిణీలో పదేండ్లుగా జరిగిన అవినీతిపై చర్యలు తీసుకోవాలి :టీఎంఎంకేఎస్**



హైదరాబాద్: ఎండిన చెరువులు, కుంటల లీజులను రద్దు చేయాలని తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం(టీఎంఎంకేఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహా అధ్యక్షతన గెట్‌టుగెదర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బాల కృష్ణ మాట్లాడుతూ కరువు ప్రభావంతో రాష్ట్రంలో చెరువులు, కుంటలు ఎండిపోయాయని తెలిపారు. దీంతో మత్స్య పరిశ్రమ తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మత్స్య కారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ ఏడాది చేప, రొయ్యపిల్లల పంపిణీ టెండర్ల విధానం కాకుండా మత్స్య సొసైటీల ఖాతాల్లో నగదు జమచేయాలని విజ్ఞప్తి చేశారు. పదేండ్ల నుంచి చేపల, రొయ్యల పంపిణీ టెండర్లలో జరిగిన అవినీతిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మత్స్యపరిశ్రమ అభివృద్ధి మత్స్యకారుల సంక్షేమానికి ప్రత్యేక మంత్రిని నియమించాలని కోరారు. సుమారు పది లక్షల మత్స్యకార కుటుంబాలు ఈవృత్తిపై ఆధారపడి ఉపాధి పొందుతున్నాయని తెలిపారు. దాదాపు 5,500 ప్రాథమిక మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల్లో 4.20లక్షల మంది సభ్యులుగా ఉన్నారని పేర్కొన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం మూలంగా వారి జీవితాల్లో ఎలాంటి మార్పులు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రభుత్వమైనా వారి అభివృద్ధికి తగిన కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు చెరువులు, కుంటలను కబ్జా చేస్తున్నారని, మరో పక్క పారిశ్రామిక అభివృద్ధి పేరుతో పట్టణాల్లో రసాయనాలను డ్రైనేజీని చెరువులు, కుంటల్లోకి వదులుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో మత్స్య సంపద అంతరించిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కబ్జాలకు గురైన చెరువులు, కుంటలు, జలవనరులను గుర్తించి కాపాడాలని డిమాండ్ చేశారు. పదేండ్లలో మత్స్య శాఖలో ఎన్‌సీడీసీ నుంచి తెచ్చిన రూ. వెయ్యి కోట్ల రుణాలు, సంక్షేమ పథకాల్లో జరిగిన అవినీతిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వృత్తి ప్రమాదంలో చనిపోయిన వారికి ఎక్స్‌గ్రేషియో, ఇన్సూరెన్స్ అందక ఆయా కుటుంబాలు ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్నాయని తెలిపారు. ఆ కుటుంబాలను అదుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లాల మత్స్య సహకార సంఘాల సమాఖ్య ఎన్నికలు జరిపి రాష్ట్ర పెడరేషన్‌కు కూడా ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీహెచ్ వెంకన్న, మామిళ్ల జగదీష్ పాల్గొన్నారు.

# కూతురు ప్రేమ పెళ్లి.. ఆమె ఫ్లెక్సీకి నివాళులర్పించిన తండ్రి



కరీంనగర్: ఓ తండ్రి కన్నీటి గాథ ఇది.. గుండె మాటున ఆవేదన ఇది. 20 ఏళ్లు కంటికి రెప్పలా కాపాడి.. తనే ప్రాణంగా చూసుకున్న తండ్రిని కాదని ఆ యువతి ప్రేమ వివాహం చేసుకుంది. దీంతో ఆ తండ్రి మనసు విరిగిపోయి తన కూతురికే షాక్ ఇచ్చాడు. ఆమె బతికుండగానే శ్రద్ధాంజలి ఫ్లెక్సీ ఏర్పాటు చేసి దాన్ని ఇంటి ముందే కట్టి కన్నీరు మున్నీరుగా విలపించాడు. అంతే కాకుండా సోషల్ మీడియాలో వాటిని పోస్ట్ చేసి బంధువులందరికీ తన కూతురు చనిపోయిందని చెప్పాడు. తీవ్ర మనస్తాపంతో చేసిన ఆ తండ్రి చేసిన పనికి బంధువులతో పాటు స్థానికులూ షాక్ అయ్యారు. ఇదీ తీవ్ర చర్చనీయాంశమై వైరల్ అవుతోంది. ఈ ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లాలో జరిగింది.సిరిసిల్ల జిల్లాలో ఈ ఘటన సంచలనంగా మారింది. పట్టణంలో చిలువేరి మురళి కుమార్తె అనూష్ణ.. ఓ అబ్బాయిని ప్రేమించి ఇంటి నుంచి వెళ్లిపోయి పెళ్లి చేసుకుంది. ఈ విషయం తెలిసిన తల్లిదండ్రులు షాక్ గు గురయ్యారు. తమ కూతురు అలాంటి పని చేయదని.. తన బిడ్డను మభ్య పెట్టి ఆ యువకుడు పెళ్లి చేసుకున్నాడని కన్నీరు మున్నీరుగా విలపించారు. కంటికి రెప్పలా చూసుకున్న కూతురు అలా చేయడంతో తట్టుకోలేని ఆ తండ్రి తీవ్ర మనస్తాపంతో కూతురికే షాక్ ఇచ్చాడు. ఇంటి ముందే ఆమె శ్రద్ధాంజలి ఫ్లెక్సీ ఏర్పాటు చేశాడు. అంతే కాకుండా దీన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేసి బంధువులు అందరికీ తన కూతురు చనిపోయిందని చెప్పాడు. తీవ్ర మనస్తాపం, ఆవేదనతో ఆ తండ్రి చేసిన పనికి అంతా షాక్ అయ్యారు. దీనికి సంబంధించిన వీడియో వైరల్ అవుతోంది. 'అమ్మలారా.. అయ్యలారా.. నా బిడ్డ వెళ్లిపోయింది. మంచిగా కాలేజీలో చదువుతోన్న అమ్మాయిని కొందరు ట్రాప్ చేశారు. ఇలా ఎవరూ బతకొద్దు. అమ్మా ఎవరూ ఇలా చేయకండి. మీ తల్లిదండ్రులను మోసం చేయకండి. మీ కాళ్లు మొక్కుతా.' అంటూ ఆ తండ్రి వీడియోలో ఆవేదన వ్యక్తం చేశారు.

# 3 నెలల పాటు వరంగల్, కరీంనగర్ రోడ్డు బంద్

వరంగల్: వరదలకు ప్రధాన కారణమైన నయీంనగర్ నాలా విస్తరణ, బ్రిడ్జి పునః నిర్మాణ పనులు షురూ అయ్యాయి. బ్రిడ్జి నిర్మాణ పనుల వల్ల కరీంనగర్ ? వరంగల్ మధ్య ప్రధాన రహదారిపై రాకపోకలు నిలిచిపోయాయి. మూడు నెలల పాటు వాహనాలు దారి మళ్లిస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. ఇందుకు ప్రత్యామ్నాయ మార్గాల గుండా వెళ్ళాలని సూచిస్తున్నారు. ప్రస్తుత వాహనాల సంఖ్య క్రమంగా పెరిగింది. గతంలో కట్టిన బ్రిడ్జి రాకపోకలకు సరిపోని పరిస్థితులు ఏర్పడ్డాయి. అంతేగాక ప్రతి వర్షాకాలంలో వరద నీటి ప్రవాహానికి ముంపునకు గురవుతోంది.

దీంతోనే కొత్త బ్రిడ్జి నిర్మాణానికి అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇందులో భాగంగా నయీంనగర్ వద్ద రూ.8.5 కోట్లతో పాత బ్రిడ్జి కూల్చివేసి కొత్తగా నిర్మించేందుకు శ్రీకారం చుట్టింది రాష్ట్ర ప్రభుత్వం. ఇటీవలె మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, కొండా సురేఖ శంకుస్థాపన చేశారు. జూన్ నెలలో వచ్చే వర్షాకాలం దృష్ట్యా.. ఆలోగానే కొత్త బ్రిడ్జి పనులు పూర్తి చేసేలా యాక్షన్ ప్లాన్ తయారు చేశారు.వరంగల్ నుండి కరీంనగర్ వెళ్ళాలంటే హనుమకొండలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్, నయీంనగర్, కేయూ జంక్షన్ మీదుగా వెళ్ళాలి. ప్రస్తుతం నయీంనగర్ బ్రిడ్జి పునః నిర్మాణ పనులు జరుగున్నాయి. బ్రిడ్జి కూల్చివేత సందర్భంగా ఈ రహదారి మొత్తం మూసివేశారు అధికారులు. మూడు నెలల పాటు ఈ ప్రధాన రహదారి మూసి వేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ మూడు నెలలు వాహనాల దారి మళ్లింపు ఉంటుందని వెల్లడించారు. రాకపోకలకు అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా వాహనదారులు వెళ్లాలని అధికారులు సూచిస్తున్నారు.కరీంనగర్ నుండి ఖమ్మం, నర్సంపేట, వరంగల్ వైపుకు వెళ్లవలసిన భారీ వాహనాలు కేయూ జంక్షన్ నుండి పెగడపల్లిడబ్బాల, పెద్దమ్మ గడ్డ, ఆటోనగర్, మీదుగా వెళ్లాల్సి ఉంటుంది. కరీంనగర్ నుండి వచ్చే ఖీఅ బస్సులు కేయూ జంక్షన్ నుండి పెగడపల్లిడబ్బాల, పెద్దమ్మ గడ్డ, ములుగు రోడ్డు జంక్షన్, అమృత జంక్షన్, హన్మకొండ చౌరస్తా మీదుగా బస్టాండ్‌కు చేరుకునేలా రూట్ మ్యాప్ ప్రకటించారు ట్రాఫిక్ సిబ్బంది.ఖమ్మం నుండి వరంగల్ మీదుగా కరీంనగర్ వైపు వెళ్లవలసిన భారీ వాహనాలు ఉరుసుగుట్ట, కడిపికొండ, మడికొండ, ౫ఖీఖీ మీదుగా వెళ్లాల్సి ఉంటుంది. వరంగల్, నర్సంపేట వైపు నుండి కరీంనగర్ వైపుకు వెళ్లవలసిన భారీ వాహనాలు ఓఉఓ సర్కిల్, ములుగు రోడ్డు జంక్షన్, పెద్దమ్మ గడ్డ, పెగడపల్లిడబ్బాల, కేయుసి జంక్షన్ మీదుగా వెళ్లాలని అధికారులు తెలిపారు. హన్మకొండ నుండి కరీంనగర్ వైపు వెళు ౄ ఖీఅ బస్సులు హన్మకొండ చౌరస్తా, అమృత జంక్షన్, ములుగు రోడ్డు జంక్షన్, పెద్దమ్మ గడ్డ, పెగడపల్లిడబ్బాల, కేయూ జంక్షన్ మీదుగా వెళ్లేలా ట్రాఫిక్ డైవర్ట్ చేస్తున్నారు.వచ్చే వర్షాకాలం వరకు ఓరుగల్లు ప్రజలకు పూర్తిగా వరద ముప్పు నుండి విముక్తి కల్పించే లక్ష్యంతో పనులు చేపట్టారు అధికారులు.

# కొండగట్టు హనుమాన్ దేవాలయంలో చిన్న హనుమాన్ జయంతి ఉత్సవ వేడుకలు

**జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా**

జగిత్యాల: ఈ నెల 22 నుండి 24 వరకు కొండగట్టు హనుమాన్ దేవాలయంలో శ్రీ చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలు ఘనంగా, సంప్రదాయబద్ధంగా అన్ని ఏర్పాట్లతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు.సోమవారం రోజున ఐడీవోసీ సమావేశ మందిరంలో చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాల నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు దేవాలయ ఆధ్వర్యంలో నిర్వహించాలని అన్నారు. జయంతి ఉత్సవాలకు వచ్చే భక్తుల వాహనాల పార్కింగ్ కు 7 స్థలాల్లో పార్కింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని, పార్కింగ్ ప్రాంతాల్లో త్రాగునీరు, శానిటేషన్ కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు. భక్తుల సౌకర్యార్థం లడ్డు, పులిహోర ప్రసాదాల విక్రయములకు 14 కౌంటర్లు, కేశఖండన ప్రత్యేక దర్శనం టికెట్ల కౌంటర్లకు 12 కౌంటర్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఆయా కౌంటర్లలో 3 షిఫ్టులలో సిబ్బందిని కేటాయిస్తున్నట్లు తెలిపారు. దీక్ష స్వాముల మాల విరమణ చేయుటకు కోనేరు వద్ద గల హాల్ నందు 3 షిఫ్టులలో అర్చకులను ఏర్పాటు చేసి మాల విరమణ చేయుటకు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. నూతన కోనేరులోని నీటినీ ఎప్పటికప్పుడు పంపిణి చేసి శుభ్రపరచడం జరుగుతుందని, 120 షవర్ బాత్ లు మహిళలు, పురుషులకు ప్రత్యేకంగా డ్రెస్సింగ్ రూం లు ఏర్పాటు చేయడం జరుగుతుందని, కేశ ఖండనం చేసుకొనుటకు వీలుగా 1,500 మంది నాయీ బ్రాహ్మణులను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. తలనీలాలు ఇచ్చే ప్రాంతంలో ఎలాంటి సంఘటనలు జరుగకుండా క్యూ పద్ధతిని పాటించే విధంగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. భక్తుల సౌకర్యార్థం వివిధ ప్రాంతాలలో 76 శాశ్వత మరుగుదొడ్లు, 58 తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దీక్ష స్వాములు కూర్చునేందుకు ప్రత్యేక పందిళ్ళు, బారికేడ్లు నిర్మించడం జరుగుతుందని తెలిపారు. ఆలయ ప్రాంగణం, రోడ్లు , ధర్మశాలాలు, చుట్టూ పక్కల పారిశుద్ధ్య పనులు నిరంతరం నిర్వహించడానికి అవసరమైన సిబ్బందిని ప్రత్యేక గౌన్లు వేసుకొని విధులు నిర్వహించుటకు ఏర్పాట్లు చేపట్టాలని తెలిపారు. ఆలయ సమీపాలు, చుట్టూ పక్కల ప్రాంతాలలో 28 చలి వెంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. వివిధ ప్రాంతాల నుండి కాలి నడకన వచ్చే భక్తులకు రేడియం స్టిక్కర్లను అందించాలని, ముఖ్యంగా రాత్రి వేళల్లో కాలి నడకన వచ్చే భక్తులకు స్టిక్కర్లు అందించడం ద్వారా వాహన ప్రమాదాలను అరికట్టవచ్చని సూచించారు. కాలి నడకన వచ్చే భక్తుల దాహార్తి తీర్చేందుకు ఆయా గ్రామాలలో చలి వెంద్రాలను ఏర్పాటు చేయాలని అన్నారు. స్వామి వారి ఆలయం ప్రత్యేకంగా విద్యుదీపాలంకరణ చేయడం జరుగుతుందని, ఎప్పటికప్పుడు అనౌన్స్ మెంట్ ద్వారా భక్తులకు మరింత సేవలు అందించాలని సూచించారు. దేవాలయం, వివిధ ధార్మిక స్వచ్ఛంధ సంస్థల ద్వారా అన్నదాన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని, స్వచ్ఛంధ సంస్థలకు జిల్లా యంత్రాంగం అవసరమైన సహకారం అందిస్తుందని తెలిపారు. దేవాలయం లోపల, బయట 64 సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా 5 ఆరోగ్య కేంద్రాలను దేవాలయం లోపల, బయట ఏర్పాటు చేయడం జరుగుతుందని, వేసవి కాలం దృష్ట్యా అవసరమైన మందులు, ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. దేవస్థానం తరపున పార్కింగ్ స్థలాల నుండి దేవాలయం వరకు భక్తుల సౌకర్యార్థం రెండు బస్సులను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. పోలీసుల ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించడం జరుగుతుందని, విద్యుత్ సరఫరాలో అవాంతరాలు తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ట్రాన్స్ ఫార్మర్ల మరమ్మతులు, తదితర ఏర్పాట్లు చేపట్టాలని అన్నారు. మిషన్ భగీరథ ద్వారా అవసరమైన నీటి సరఫరా కొండపైకి వచ్చే విధంగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. దేవాలయ అవసరాల నిమిత్తం నీటి వసతి కల్పించాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. అత్యవసర వైద్య సేవలు అందించేందుకు రెండు అంబులెన్సు లను సిద్ధంగా ఉంచాలని రెడ్ క్రాస్ సహకారం తీసుకోవాలని సూచించారు. అగ్ని ప్రమాదాలు జరుగకుండా ముందస్తు జాగ్రత్తలు చేపడుతూ అత్యవసర సమయాల్లో అగ్నిమాపక వాహనాన్ని అందుబాటులో ఉంచాలని అన్నారు. కరీంనగర్, వేములవాడ, వరంగల్, మంచిర్యాల, సిరిసిల్ల, హుజురాబాద్, కోరుట్ల, మెట్ పల్లి, జగిత్యాల డిపోల నుండి భక్తుల సౌకర్యార్థం కొండగట్టుకు బస్సుల సౌకర్యం కల్పించాలని ఆర్టీసి అధికారులను ఆదేశించారు. భక్తులకు మంచి సౌకర్యాలు కల్పిస్తూ స్వామి వారి దర్శనం కలిగించే విధంగా ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని అన్నారు. జిల్లా యంత్రంగం ఆధ్వర్యంలో అధికారులను జాతర సమయంలో పంపించడం జరుగుతుందని తెలిపారు. లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళికి లోబడి అధికారులు తమ విధులను నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర, అదనపు ఎస్పి వినోద్ కుమార్, డిఎస్పి రఘు చందర్, కొండగట్టు ఆలయ ఈ.ఓ. చంద్రశేఖర్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పంటకు నీళ్లు పారించేందుకు వెళ్లి ప్రాణాలు వదిలిన రైతు



వరంగల్ : విద్యుత్ షాక్‌తో రైతు మృతి చెందిన ఘటన వరంగల్ జిల్లా ఖానాపురం మండలంలోని కొడ్తిమాట్ తండాలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసుల, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. తండాకు చెందిన బానోత్ చందర్(50) తన పొలంలో మక్కజొన్న పంటను సాగు చేస్తున్నాడు. కొద్ది రోజులుగా తన వ్యవసాయ బావిలో నీళ్లులేకపోవడంతో పంట ఎండిపోతున్నది. దీంతో పంటకు నీళ్లు పారించేందుకు పొలం పక్కనే ఉన్న తన బాబాయి సోమ్లా బావి నుంచి నీటిని పారించేందుకు వెళ్లాడు. మోటరు వేసే క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై చందర్ అక్కడికక్కడే మృతిచెందాడు. సమీప వ్యవసాయ పొలాల్లోని రైతులు గమనించి కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. పెద్ద కుమారుడి వివాహం కాగా, చిన్న కుమారుడికి ఈ నెల 24న వివాహం జరగాల్సి ఉంది. ఇంతలోనే మృత్యువాత పడడంతో కుటుంబసభ్యుల రోదనలు మిన్నంటాయి. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రఘునాథ్ తెలిపారు.

# మంత్రి పొంగులేటి కుమారుడికి కస్టమ్స్ సమన్లు..

## అసలేం జరిగిందంటే..?



తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివా(సెడ్డి కుమారిడికి చెన్నై కస్టమ్స్ విభాగ అధికారులు సమన్లు జారీ చేశారు.

ప్రస్తుతం ఈ వ్యవహారం హాట్ టాపిక్గా మారింది. గత ఎన్నికల్లో ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి పెద్ద దిక్కుగా వ్యవహరించిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి తనతోపాటు పలువురు ఎమ్మెల్యేలను గెలిపించుకుని మంత్రి అయ్యారు. తాజాగా ఆయన కుమారుడు హర్షారెడ్డికి చెన్నై కస్టమ్స్ అధికారులు సమన్లు జారీ చేయడం రాజకీయంగా ఆసక్తిని రేకెత్తిస్తోంది. హర్షారెడ్డి డైరక్టర్గా ఉన్న హైదరాబాద్లోని కంపెనీని చెన్నై కస్టమ్స్ అధికారులు సమన్లు పంపించి.. విచారణకు హాజరు కావాల్సిందిగా సూచించినట్లు తెలుస్తోంది. ఈ సమన్లు జారీకి అత్యంత ఖరీదైన వస్తువులను తెప్పించడమే కారణంగా తెలుస్తోంది. హర్షారెడ్డి విదేశాల నుంచి అత్యంత ఖరీదైన వాచ్లను తెప్పించినట్లు కస్టమ్స్ అధికారులు చెబుతున్నారు.

**డెంగీ జ్వరమన్న హర్షారెడ్డి**

మంత్రి కుమారుడికి సమన్లు జారీ చేసిన చెన్నై కస్టమ్స్ అధికారులు విచారణకు ఈ నెల నాలుగో తేదీన హాజరుకావాలని సూచించారు. అయితే, హర్షారెడ్డి తాను డెంగీ జ్వరంతో బాధపడుతున్నట్లు అధికారులకు చెప్పడంతోపాటు రాలేనని స్పష్టం చేశారు. ఈ నెల 27 తరువాత హాజరయ్యేందుకు అవకాశం కల్పించాలని ఆయన కోరారు. దీనికి చైన్నై కస్టమ్స్ అధికారులు సానుకూలతను వ్యక్తం చేసినట్టు చెబుతున్నారు. ఈ వ్యవహారంపై కాంగ్రెస్ పార్టీ నేతలు, మంత్రి ఇప్పటి వరకు మాట్లాడలేదు.

**హాంకాంగ్ నుంచి భారత్కు**

కస్టమ్స్ అధికారులు వాచ్లు కొనుగోలు వ్యవహారంపైనా ఆరోపణలు చేస్తున్నారు. హర్షారెడ్డి హాంకాంగ్లో ఉంటున్న భారతీయుడు, లగ్జరీ వాచ్లు డీలర్ మహ్మద్ ఫహేరుద్దీన్ ముబీన్ నుంచి ఈ ఏడాది ఫిబ్రవరి ఐదో తేదీన అలోకం నవీన్ కుమార్ సింగపూర్ - చెన్నై విమానంలో గడియారాలను తీసుకువచ్చాడు. అతడిపై స్మగ్లింగ్ కేసు నమోదు చేశారు. ఆ వాచీలు విలువ రూ.1.73 కోట్లుగా ఉంటుందని నిర్ధారించారు. వాటిని హర్షారెడ్డి కోసం తెచ్చినట్టు కస్టమ్స్ అధికారులు ఆరోపిస్తున్నారు. పోలీసులకు చిక్కిన నవీన్ కుమార్ విచారణలో భాగంగా ఈ వాచ్లను హర్షారెడ్డి కోసం తెచ్చినట్టు చెప్పినట్టు కస్టమ్స్ అదికారులు చెబుతున్నారు. తాను హర్షారెడ్డికి, ముబీన్కు మధ్యవర్తిగా మాత్రమే ఉన్నట్టు నవీన్ కుమార్ చెప్పడంతో.. కస్టమ్స్ అధికారులు మంత్రి కుమారుడికి నోటీసులు జారీ చేశారు. క్రిప్టో కరెన్సీ ద్వారా హర్షారెడ్డి ఆ మొత్తాన్ని బదలాయించినట్టు విచారణలో తేలింది. చెన్నైలోని అలందూరు కోర్టు ఏప్రిల్ ఒకటో తేదీన ఇచ్చిన ఉత్తర్వులు మేరకు నవీన్ కుమార్ను అరెస్ట్ చేయడంతోపాటు హర్షారెడ్డిని విచారించేందుకు కస్టమ్స్ అధికారులు సిద్ధమయ్యారు. ఈ వ్యవహారం ఎటు తిరుగుతుందో అన్న ఆసక్తి నెలకొంది. పార్లమెంట్ ఎన్నికలకు ముందు ఈ వ్యవహారం వెలుగులోకి రావడంతో రాజకీయంగా ఆరోపణలు, ప్రత్యారోపణలకు ఆస్కారమిచ్చేదిగా కనిపిస్తోంది. ఈ వ్యవహారంపై హర్షారెడ్డి మాట్లాడుతూ కస్టమ్స్ అధికారుల ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని కొట్టి పారేశారు.

# గ్రామాల్లో ప్రజలకు ఆరోగ్యం పట్ల చైతన్యం కల్పించాలి..

**- ఆరోగ్యమే మహాభాగ్యం..**

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..**



వేములవాడ: గ్రామాల్లో ప్రజలకు ఆరోగ్యం పట్ల చైతన్యం కల్పించేందుకు కళాకారుల చేత ప్రత్యేక ప్రోగ్రాములు నిర్వహిస్తామని, ఆరోగ్యమే మహాభాగ్యమని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.

ఆదివారం వేములవాడ పట్టణంలోని శ్రీ కృష్ణ వేణి టాలెంట్ స్కూల్ లో హార్ట్ ఫుల్ నెస్ లో భాగంగా శ్రీరామచంద్ర మిషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా మెడిటేషన్ వల్ల కలిగే లాభాల గురించి అవగాహన సదస్సు నిర్వహించన కార్యక్రమానికి ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ప్రభుత్వ విప్ మాట్లాడుతూ మెడిటేషన్ అనేది ఒక అద్భుతమైన ప్రక్రియ అని దీనిని ప్రతి ఒక్కరూ ప్రతిరోజు ఒక అరగంట చేయడం వల్ల అద్భుతమైన ఫలితాలను పొందుతారని అన్నారు. ఆరోగ్యవేం మహాభాగ్యమని,ఆరోగ్యవంతమైన సమాజంతోనే అభివృద్ధి సాధ్యమని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ, పౌష్టికాహారం తీసుకుంటూ, రోగ నిరోధక శక్తిని పెంచుకోవలన్నారు. ధ్యానం చేయడం వలన మనసు ఉల్లాసంగా ఉంటూ మనం దైనందిన జీవితంలో చురుగ్గా ఉంటమన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఆరోగ్యనికి పెద్ద పిట వేస్తోందన్నారు. మారుతున్న ఆహారపు అలవాట్ల వలన ప్రజలు చాలా వరకు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని గతంలో సహజ సిద్ధమైన వనరులను ఉపయోగించి పంటలు పండించే వారిని కానీ నేడు మారుతున్న కాలానికి అనుగుణంగా ఎక్కువ మొత్తంలో రసాయనాలు ఉపయోగిస్తున్నారని దీనివలన కుడా అన్నదగ్గ సమస్యలు ఎదుర్కొంటున్నారని అనేక పరిశోధనలు వెల్లడించాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థం మాధవి, వైస్ చైర్మన్ బింగి మహేష్, డి ఎం హెచ్ ఓ సుమన్ మోహన్ రావు,డాక్టర్లు పద్మాలత, శ్రీనివాస్, శోభారాణి ,రజిని, ప్రవీణ్ ,సంతోష్,టీచర్లు మాధవి, గీతాదేవి,శ్రీరామచంద్ర మిషన్ సభ్యులు కొండం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ హెచ్ఐవి/ఎయిడ్స్ పరీక్ష చేయించుకోవాలి

**- టి. కిషన్, వై ఆర్ జి కేర్ సంస్థ లింకు వర్కర్**



గోవిందరావుపేట: ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెచ్ఐవి/ఎయిడ్స్ పరీక్ష చేయించుకోవాలని వై ఆర్ జి కె సంస్థ లింకు వర్కర్ టి కిషన్ అన్నారు.

సోమవారం మండలంలోని పస్రా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఆశ డే మీటింగ్ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ సిహెచ్ మధు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో వై ఆర్ జి కేర్ సంస్థ లింక్ వర్కర్ టీ. కిషన్ గారు హెచ్ఐవి/ఎయిడ్స్ పై అవగాహనా కల్పించడం జరిగింది. ప్రతి ఒక్కరికి హెచ్ఐవి పరీక్ష చేయించు కోవాలి అని అన్నారు. ఏమన్నా సందేహం వస్తే దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి లో ఐసీటీసీ కేంద్రం లో హెచ్ఐవి పరీక్ష చేయించు కోవాలి అన్నారు. ప్రాణాంతకమైన హెచ్ఐవి సుఖ వ్యాధి 4 మార్గాలు గా వస్తాయి 1)సురక్షితం కానీ లైంగిక సంబంధాలు వల్ల 2). కలిసితమైన సూదులు ఇంజక్షానలా ద్వారా 3). పరీక్షంచ్చని రక్త మార్పిడి వల్ల 4). హెచ్ఐవి గర్భిణీ స్త్రీ నుండి పుట్టబోయే బిడ్డకి వస్తుంది అందుకే ప్రతి ఒక్కరికి హెచ్ఐవి /ఎయిడ్స్ పట్ల అవగాహనా కల్గి ఉండలి అని అన్నారు ఈ మీటింగ్ లో హెల్త్ సూపర్ వేజర్లు ఏఎన్ఎం లు ఆశ కార్య కర్తలు పాల్గొన్నారు.


# శ్యాగణిక వంశం నుండి ఉగాది శుభాకాంక్షలు..

## విడుదల తేదీ ఫిక్స్ చేసిన శ్రీ విష్ణు 'స్వాగ్'

రొటీన్ సినిమాలకు భిన్నంగా తనకంటూ డిఫరెంట్ కథలను ఎంచుకుంటూ విజయాలను అందుకుంటున్నాడు టాలీవుడ్ హీరో శ్రీ విష్ణు. ఈ హీరో స్వాగ్ అంటూ ఒక సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. బోరింగ్ కథలకు టాటా చెబుతూ! సరికొత్త పంథాలో అచ్చ తెలుగు సినిమా #SWAG శ్వాగణిక వంశానికి స్వాగతం అంటూ ఈ మధ్యే గ్లింప్స్‌ను విడుదల చేయగా.. ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. ఇదిలావుంటే తాజాగా ఈ మూవీ విడుదల తేదీని అనౌన్స్ చేసింది.

ఉగాది పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన స్వాగ్ టీమ్ ఈ సినిమాను జూలైలో ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు ప్రకటించింది.

ఈ విషయాన్ని తెలుపుతూ.. శోభకృత్ దాటి క్రోధి నామ సంవత్సరానికి వచ్చేసిన అన్ని వంశాలకు శ్యాగణిక వంశం నుండి శుభాకాంక్షలు. మేము కూడా వస్తున్నాం. మీ అభిమాన వెండితెరల మీదకి గ్రీష్మ ఋతువు, ఆషాడ మాసం. జూలై మొదటి వారం నుంచి మగవాడి మోత అంటూ రాసుకోచ్చింది. కాగా ఈ పోస్టు ప్రస్తుతం సోషల్




మీడియాలో వైరల్‌గా మారింది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ అధినేత టీజీ విశ్వ ప్రసాద్ ఈ సినిమాకు నిర్మాతగా వ్యవహరిస్తుండగా.. ఈ సినిమాకు హసిత్ గోలి దర్శకత్వం వహించబోతున్నాడు. వివేక్ సాగర్ సంగీతం అందిస్తుండగా.. వేద రామన్ శంకరన్ సినిమాటోగ్రఫర్ గా వ్యవహరిస్తున్నారు.

# విడుదలై నెల కాకుండానే ఓటీటీలోకి వస్తున్న 'ఓం భీమ్ బుష్'

రాజరాజచోర, సామజవరగమన, 'బ్రోచేవారెవరురా' సినిమాలతో కామెడీ సినిమాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచాడు టాలీవుడ్ యువహీరో శ్రీవిష్ణు.

ఈ యువ నటుడు మళ్లీ అదే జానర్‌లో నటించిన తాజా చిత్రం 'ఓం భీమ్ బుష్' నో లాజిక్.. ఓన్లీ మ్యాజిక్ అనేది ఈ సినిమా ఉపశీర్షిక. రాహుల్ రామకృష్ణ, ప్రియదర్శి ప్రధాన పాత్రలు పోషించారు. రీతూవర్మ హీరోయిన్‌గా నటించగా.. కామెడీ ఎంటర్‌టైనర్‌గా వచ్చిన ఈ చిత్రానికి 'హుషార్' ఫేమ్ శ్రీ హర్ష కొనుగంటి దర్శకత్వం వహించాడు. ఈ సినిమా మార్చి 22న ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి ఫన్ ఎంటర్‌టైనర్‌గా విజయాన్ని అందుకుంది. ఇక ఈ సినిమా ప్రస్తుతం థియేటర్‌లో ఉండగానే ఓటీటీ అప్‌డేట్‌ను ఇచ్చారు మేకర్స్.

ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ లో ఏప్రిల్ 12 నుంచి ఈ సినిమాను స్ట్రీమింగ్ చేయబోతున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించారు. శ్రీకాంత్ అయ్యంగార్, ఆదిత్య మీనన్, మరియు రచ్చ రవి ఈ సినిమాలో కీలకమైన పాత్రలో కనిపించనున్నారు.

ఈ సినిమా కథ విషయానికి వస్తే.. క్రిష్ (శ్రీవిష్ణు), వినయ్ గుమ్మడి(ప్రియదర్శి), మ్యాడీ రేలంగి(రాహుల్ రామకృష్ణ) లెగసీ యూనివర్సిటీలో పీహెచ్‌డీ విద్యార్థులు. వీరి అల్లరి భరించలేక, బలవంతంగా వీరిని పాస్ చేయించి మరీ యూనివర్సిటీ నుంచి బయటకి గెంటుతాడు ఆ కళాశాల ప్రొఫెసర్ (శ్రీకాంత్ అయ్యంగార్). షెల్టర్ పోవడంతో ముగ్గురూ భైరవపురం చేరుకుంటారు. ఆ ఊరులో




ఎ టు జెడ్ సర్వీసెస్ అనే దుకాణం తెరుస్తారు. తమకు తెలిసిన విద్యలను ఉపయోగించి, అందరినీ తెలివిగా మోసం చేస్తూ డబ్బు సంపాదిస్తుంటారు. అయితే, వీళ్లు ముగ్గురూ చేస్తున్న మోసం ఆ ఊరు జనానికి తెలిసిపోతుంది. దాంతో ఆ ఊరి పెద్ద ఈ ముగ్గురికి ఓ పరీక్ష పెడతాడు. ఆ ఊళ్లో ఉన్న సంపంగిమహల్‌లో బంగారు నిధి ఉంటుంది. ఆ నిధిని తీసుకొస్తే మీరు మోసగాళ్లు కాదని నమ్ముతాం అంటారు. అసలు విషయం ఏంటంటే.. ఆ మహల్లో దెయ్యం ఉంటుంది. దానిపేరు సంపంగి. ఈ విషయం తెలిసి కూడా ఆ మహల్లోకి అడుగుపెడతారు హీరోలు ముగ్గురూ. మరి వారి మహల్లోకెళ్లిన ముగ్గురుకీ ఎలాంటి అనుభవాలు ఎదురయ్యాయి? ఆ మహల్లోని సంపగి దెయ్యం కథేంటి? ఈ ప్రశ్నలకు సమధానమే మిగతా కథ..

# బిచ్చగాడు స్థాయి విజయాన్ని లవ్ గురు సాధిస్తుంది

'లవ్ గురు' కథ విన్నాక ఇది నా కెరీర్‌లో 'బిచ్చగాడు' తర్వాత అంత పెద్ద హిట్ అవుతుందని దర్శకుడు వినాయక్‌కు చెప్పాను. మృణాళిని మంచి నటి. ఈ సినిమాలో తన నటన మీ అందర్నీ ఆకట్టుకుంటుంది. ఈ సినిమాతో ఆమెకు నేషనల్ అవార్డ్ వస్తుందని చెప్పగలను. ఇక భరత్ మ్యూజిక్ సూపర్.' అన్నారు విజయ్ ఆంటోనీ. ఆయన కథానాయకుడిగా నటించి, నిర్మించిన చిత్రం 'లవ్ గురు'. మృణాళిని రవి కథానాయిక. వినాయక్ వైద్యనాథన్ దర్శకుడు.

రంజాన్ పర్వదిన సందర్భంగా ఈ నెల 11న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ఏర్పాటుచేసిన ప్రీరిలీజ్ వేడుకలో విజయ్ ఆంటోనీ మాట్లాడారు. 'ఇందులో నా పాత్ర పేరు లీల. నా కెరీర్‌లో లభించిన గొప్ప పాత్ర ఇది. హీరోతో సమానమైన ప్రాధాన్యత నా పాత్రకు ఉంటుంది. న్యాయం చేశాననే అనుకుంటున్నాను. ఈ సినిమా కోసం నన్ను యాక్టింగ్ క్లాసులకు పంపారు విజయ్ ఆంటోని. ఈ సినిమా చూశాక మీ లైఫ్ పార్ట్‌నర్స్‌తో మీరు మరోసారి ప్రేమలో పడతారు' అని మృణాళిని రవి చెప్పారు. అనుకోకుండా విజయ్ ఆంటోనీ నుంచి వచ్చిన ఊహించని ఫోన్ కాల్ తన కెరీర్‌ని



మార్చేసిందని, ప్రేమ ద్వారా యూనివర్స్‌లో ఏదైనా సాధ్యమే అనే అంశాన్ని ఈ కథలో చెబుతున్నామని, నేటి జనరేషన్ ఆడియన్స్‌కి ఈ సినిమా అంకితం ఇస్తున్నానని దర్శకుడు వినాయక్ వైద్యనాథన్ తెలిపారు. ఇంకా మైత్రీ మూవీమేకర్స్ అధినేతలు: నవీన్ యర్నేని, రవిశంకర్, రచయిత భాష్యశ్రీ, సంగీత దర్శకుడు భరత్ ధనశేఖర్, ఇంకా మైత్రీ పంపిణీదారులు ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.

# గంగమ్మ జాతరలో తగ్గేదేలే..

ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న పాన్ ఇండియా చిత్రం 'పుష్ప–2 ది రూల్'. బాక్సాఫీస్ దగ్గర 'పుష్ప ది రైజ్' సృష్టించిన సంచలనమే ఈ హైప్‌కి కారణం.

అల్లు అర్జున్, రష్మిక మందన్న, దర్శకుడు సుకుమార్‌ల ఇమేజ్‌లు ఈ సినిమాతో పూర్తిగా మారిపోయాయని చెప్పొచ్చు. అందుకే.. వరల్డ్‌వైడ్ ఆడియన్స్‌కి 'పుష్ప–2 ది రూల్' మోస్ట్ వాంటెడ్ మూవీ.

సోమవారం బన్నీ పుట్టిన రోజు సందర్భంగా విడుదల చేసిన టీజర్‌కి విశేషమైన లభిస్తున్నదని, బన్నీ గంగమ్మ జాతర గెటప్‌లో వీర మాస్ అవతార్ అందర్నీ ఆశ్చర్యానికి గురి చేస్తున్నదని, టాలీవుడ్‌లో ఇంత విభిన్నంగా ఒక హీరో కనిపించడం ఇదే ప్రథమమని, ఒక్క టీజర్‌తో బన్నీ అంచనాలు పెంచేశారని మేకర్స్ చెబుతున్నారు.

' ఈ టీజర్‌లో బన్నీ చీరకట్టి, కాలు వెనక్కి మడిచి, పైటకొంగును అందుకున్న తీరు తీస్తుంటే, 'పుష్ప'ను ఈ సినిమా అధిగమించడం ఖాయం అనిపిస్తున్నది. టీజర్‌లో బన్నీ యాటిడ్యూడ్, దేవిశ్రీ నేపథ్య



సంగీతం మరోసారి ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రేక్షకులంతా పుష్పరాజ్ గురించి మాట్లాడుకునేలా చేశాయి. ఒక్కమాటలో చెప్పాలంటే ఈ సినిమా బన్నీ విశ్వరూపం. ఆగస్ట్ 15న పండుగ చేసుకునేందుకు సిద్ధంగా ఉండండి' అని చిత్ర బృందం పేర్కొంది.

# రియల్ లైఫ్‌ను తలపించే డియర్

'డియర్' కథను ఐశ్వర్య రాజేశ్ నా దగ్గరకు తెచ్చారు. కథ విన్నప్పుడు, ప్రతి సన్నివేశం రియల్ లైఫ్‌తో రిలేట్ చేసుకునేలా అనిపించింది. ఈ కథ భావోద్వేగాల కలబోత.

దర్శకుడు ఆనంద్ కథను అద్భుతంగా మలిచాడు.' అని జి.వి.ప్రకాశ్‌కుమార్ అన్నారు. ఆయన హీరోగా నటించిన వినోదభరిత కుటుంబకథాచిత్రం 'డియర్'. ఐశ్వర్య రాజేశ్ కథానాయిక. ఆనంద్ రవిచంద్రన్ దర్శకుడు. వరుణ్ త్రిపురనేని, అభిషేక్ రామిశెట్టి, జి.పృథ్వీరాజ్ నిర్మాతలు.

ఈ నెల 11న తమిళంలో, 12న తెలుగులో సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రీరిలీజ్ వేడుకలో చిత్ర కథానాయకుడు జి.వి.ప్రకాశ్‌కుమార్ మాట్లాడారు. హీరో సందీప్‌కిషన్, నిర్మాత సూర్యదేవర నాగవంశీ, దర్శకులు వెంకీ అట్లూరి, నందిని రెడ్డి అతిథులుగా హాజరై చిత్ర యూనిట్‌కి శుభాకాంక్షలు అందించారు. 'భాష ఏదైనా కంటెంట్ బాగుంటే ఆదరించడంలో తెలుగువారు ముందుంటారు. అందుకే ఈ సినిమాను కూడా తప్పక ఆదరిస్తారని నా నమ్మకం. నేను తెలుగమ్మాయిని. ఎప్పట్నుంచో తెలుగులో ఓ స్ట్రయిట్ సినిమా చేయాలనేది నా ఆకాంక్ష. ఇందులో నేను, జీవీ



కలిసి నటించిన సీన్లు యూత్‌ని విశేషంగా ఆకట్టుకుంటాయి. దర్శకుడు అద్భుతంగా తెరకెక్కించాడు. సినిమా చూసిన తర్వాత చిరునవ్వుతో బయటికొస్తారు' అని ఐశ్వర్య అన్నారు. గురకపెట్టడం ప్రతి ఇంట్లో ఉండే సమస్యేననీ, దానిపై కథ రాయడం ఎక్సయిటింగ్‌గా అనిపిందనీ, ట్రైలర్‌కి వాయిస్ ఇచ్చిన నాగచైతన్యకు ధన్యవాదాలని దర్శకుడు చెప్పారు. ఇంకా నటి రోహిణి, నిర్మాత త్రిపురనేని వరుణ్, అభిషేక్ రామిశెట్టి కూడా మాట్లాడారు.


# ఆరోగ్యం కోసం ఐదు సూత్రాలు..

## సమంత మార్నింగ్ రొటీన్ ఇదీ

స్టార్ హీరోయిన్ సమంత గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. అందం, అభినయంతో తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకుంది. దక్షిణాదిలో స్టార్ హీరోయిన్‌గా నిలిచింది.

సౌత్‌లోనే కాదు నార్త్‌లోనూ సామ్‌కు మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. ఇక సామ్.. గత కొన్ని రోజులుగా మయోసైటిస్ తో బాధపడుతున్న విషయం తెలిసిందే. దాన్నుంచి పూర్తిగా కోలుకునేందుకు సినిమాల నుంచి బ్రేక్ తీసుకుంది. ప్రస్తుతం తన ఆరోగ్యంపై పూర్తిగా దృష్టి పెట్టింది. అనారోగ్య సమస్యల గురించి అందరికీ అవగాహన కల్పించేందుకు ఒక పాడ్ కాస్ట్ కూడా ప్రారంభించింది. అందులో ఆరోగ్యంతోపాటు తన పర్సనల్ లైఫ్ విషయాలను కూడా షేర్ చేసుకుంటోంది.

తాజాగా తన మార్నింగ్ రొటీన్ గురించి ఇంట్రెస్టింగ్ విషయాలను వెల్లడించింది . ఆరోగ్యం కోసం తను ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటుందో వివరించింది. ఉదయం ఎన్ని గంటలకు మేలుకుంటోంది.. లేచాక ఏమేం చేస్తుందనే ప్రతి విషయాన్ని పాడ్ కాస్ట్ ద్వారా అభిమానులతో పంచుకుంది. 'నేను ఉదయం 5:30 గంటలకు మేల్కొంటాను. లేవగానే జర్నలింగ్ తో నా రోజును ప్రారంభిస్తాను. గ్రాటిట్యూడ్ జర్నల్ రాస్తాను. ఆ తర్వాత ఐదు నిమిషాల పాటు సూర్య కిరణాలను ఆస్వాదిస్తాను.




ఆ తర్వాత బ్రీత్ ఎక్సర్‌సైజ్‌లు చేస్తాను. ఇందు కోసం నేను విమ్ హోఫ్ మెథడ్ ఫాలో అవుతాను. నేను గత కొంతకాలంగా ఇషా క్రియా చేస్తున్నాను. 25 నిమిషాల పాటు మెడిటేషన్ చేస్తాను. అలాగే కొద్ది నెలలుగా టాపింగ్ చేయడం (తలపై చేతి వేళ్లతో మసాజ్‌లా చేయడం) ప్రారంభించాను. ఇలా చేయడం వల్ల మన ఎనర్జీ బ్యాలెన్స్ చేయడానికి సాయపడుతుంది. దీని వల్ల పెయిన్స్ నుంచి రిలీవ్ ఉంటుంది. సో.. జర్నలింగ్, సన్ సోక్, విమ్ హోఫ్, మెడిటేషన్, ట్యాపింగ్. ఈ ఐదింటి వల్ల జీవితంలో గొప్ప మార్పులు జరుగుతాయి' అంటూ తన మార్నింగ్ రొటీన్ గురించి సామ్ వివరించింది.

# ఫరీదాన్‌ని చూసి ఫిదా అయిపోతున్నారట..

వేశ్యగా నటించడం తేలికైన విషయం కాదు. ప్రవర్తన, శారీరక భాష, మాటతీరు, వేషధారణ, అందం.. ఇలా ప్రతి విషయంలోనూ జాగ్రత్త వహించాలి. 'గంగూభాయ్ కతియావాడి' సినిమాలో ఈ తరహా పాత్రే అలియాభట్‌కు జాతీయ అవార్డును కట్టబెట్టింది.

ఇప్పుడు సోనాక్షి సిన్హా వంతు వచ్చింది.

'గంగూభాయ్' తీసిన సంజయ్‌లీలా బన్సాలీనే ఇప్పుడు 'హీరామండి' అనే వెబ్‌సిరీస్ తీస్తున్నారు. ఈ సిరీస్‌లో ఫరీదాన్ అనే వేశ్యగా సోనాక్షి సిన్హా నటిస్తుండటం విశేషం. మనీషా కొయిరాల, రిచా చద్దా కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సిరీస్‌కి సంబంధించిన పోస్టర్లూ, వీడియోలు సోషల్‌మీడియాలో సంచలనం సృష్టిస్తున్న నేపథ్యంలో రీసెంట్‌గా సిరీస్‌లోని 'తిలాస్మి బహెన్' అంటూ సాగే గీతాన్ని మేకర్స్ విడుదల చేశారు. ఇది సోనాక్షి సిన్హాపై చిత్రీకరించిన గీతం. విటులతో కలిసి తాగిన మత్తులో ఫరీదాన్ ఆడిపాడే ఈ పాట ఇప్పుడు బాలీవుడ్‌లో చర్చనీయాంశమైంది. రీసెంట్‌గా ఈ సిరీస్ ప్రమోషన్‌లో భాగంగా ముంబయ్‌లోని గెయిటీ థియేటర్‌కి వచ్చింది సోనాక్షి. అంతే.. వేలాదిగా వచ్చిన అభిమాన సందోహంతో ఆ ప్రాంతమంతా కిక్కిరిసిపోయింది.



ఈ గీతంలో సోనాక్షి అందానికీ, అభినయానికి అభిమానులేకాదు, సగటు ప్రేక్షకులు కూడా ఫిదా అయిపోతున్నారట. ఈ పాట గురించి సోనాక్షి మాట్లాడుతూ "హీరామండి' నా కెరీర్‌లోనే స్పెషల్. ఇందులో ఫరీదాన్ క్యారెక్టర్ కోసం ఎంతో రీసెర్చ్ చేశాను. మంచి పాత్ర ఇచ్చి ప్రోత్సహించిన సంజయ్‌సార్‌కి ధన్యవాదాలు' అంటూ ఆనందం వెలిబుచ్చింది. మే1 ఈ సిరీస్ ప్రసారం కానుంది.

# అజిత్, విజయ్, ధనుష్. భారీగా డిమాండ్ చేశారా

కంఫర్ట్ జోన్‌ని దాటి అడుగులు వేయడం అంత తేలిక కాదు. సరిహద్దులు చెరిపేసే నిర్ణయాలు తీసుకుంటున్నప్పుడు... దానికి తగ్గ ఫలితాలను ఆశించడంలో తప్పు లేదు.

ఈ విషయం మీద ఇప్పటికే ఓ క్లారిటీతో ఉన్నారు కోలీవుడ్ హీరోలు. వాళ్ల డిమాండ్స్ ఎలా ఉంటాయో ఆల్రెడీ అర్థం చేసుకుంటూనే ఉన్నారు తెలుగు మేకర్స్. తెలుగు ప్రొడక్షన్ హౌస్‌లతో టయ్యప్ అవుతున్న తమిళ హీరోలు ఎవరెవరు? చూసేద్దాం రండి... డేరింగ్ స్టెప్ వేయడంలో ఎప్పుడూ ముందుంటారనే పేరుంది ధనుష్‌కి. కోలీవుడ్‌ని దాటి అడుగు బయటపెట్టి... టాలీవుడ్ మేకర్స్ తో ములాఖత్ అయినప్పుడు ఇదే విషయం మరోసారి ప్రూవ్ అయింది.

కంఫర్ట్ జోన్‌ని దాటి అడుగులు వేయడం అంత తేలిక కాదు. సరిహద్దులు చెరిపేసే నిర్ణయాలు తీసుకుంటున్నప్పుడు... దానికి తగ్గ ఫలితాలను ఆశించడంలో తప్పు లేదు. ఈ విషయం మీద ఇప్పటికే ఓ క్లారిటీతో ఉన్నారు కోలీవుడ్ హీరోలు. వాళ్ల డిమాండ్స్ ఎలా ఉంటాయో ఆల్రెడీ అర్థం చేసుకుంటూనే ఉన్నారు తెలుగు మేకర్స్. తెలుగు ప్రొడక్షన్ హౌస్‌లతో టయ్యప్ అవుతున్న తమిళ హీరోలు ఎవరెవరు? చూసేద్దాం రండి...

డేరింగ్ స్టెప్ వేయడంలో ఎప్పుడూ ముందుంటారనే పేరుంది ధనుష్‌కి. కోలీవుడ్‌ని దాటి అడుగు బయటపెట్టి... టాలీవుడ్ మేకర్స్ తో ములాఖత్ అయినప్పుడు ఇదే విషయం మరోసారి ప్రూవ్ అయింది. మీ కాన్ఫిడెన్స్ కి వంద శాతం మార్కులు



వేస్తున్నాం సర్.. అంటూ సర్ ని సూపర్‌డూపర్ హిట్ చేసేశారు తెలుగు జనాలు. ఆ ఇచ్చిన ఎనర్జీతో ఇప్పుడు మళ్లీ శేఖర్ కమ్ముల డైరక్షన్‌లో తెలుగు ప్రొడ్యూసర్స్ తో చేస్తున్నారు ధనుష్.

లకు త్వరలోనే గుడ్‌బై చెప్పేస్తాను. నా ఫోకస్ మొత్తం రాజకీయాల మీదనే అంటూ రీసెంట్‌గా ఫ్యాన్స్ కి షాక్ ఇచ్చిన హీరో దళపతి విజయ్. ఆయన కెరీర్‌లో వారసుడు ను అంత తేలిగ్గా మర్చిపోలేరు. దిల్‌రాజు నిర్మాణ విలువలు ఎలా ఉంటాయో, కోలీవుడ్‌కి గ్రాండ్‌గా పరిచయం చేసింది వారసుడు.

తెలుగు లను యాక్సెప్ట్ చేయడానికి తమిళ హీరోలకు రెమ్యునరేషన్ భారీగా ఇస్తున్నారన్నది సర్వత్రా వినిపిస్తున్న మాట. తెలుగు మార్కెట్‌తో పాటు, తమిళ మార్కెట్ కూడా కలిసొస్తుంది కాబట్టి, నిర్మాతలు.. భారీ మొత్తంలో ఇచ్చే సాహసానికి వెనకాడటం లేదన్నది ట్రేడ్ పండిట్స్ చెబుతున్న విషయం.

క్రాసోవర్ కాంబినేషన్‌లో అనౌన్స్ అయినప్పటి నుంచే ఓ క్రేజీ బజ్ క్రియేట్ అవుతుంది. అది ప్రీ రిలీజ్ బిజినెస్‌కి బాగా ఉపయోగపడు తోంది. సరిహద్దులు దాటి చేస్తున్న లు ఇప్పటి దాకా పాజిటివ్‌గానే ఉన్నాయి. బాక్సాఫీస్ దగ్గర బాగా కాసులు కురిపించాయి. అజిత్ హీరోగా మైత్రీ మూవీ మేకర్స్ తెరకెక్కించే గుడ్ బ్యాడ్ అగ్లీ కూడా ఈ లిస్టులో ప్లేస్ కొట్టేయాలని ఆశిస్తున్నారు తల ఫ్యాన్స్.

# యాక్షన్ ఎంటర్‌టైనర్ లోడింగ్ గురూ..

## గోపీచంద్-శ్రీను వైట్ల నయా అప్‌డేట్

తెలుగు ఇండస్ట్రీలో యాక్షన్ హీరోగా పేరు తెచ్చుకున్నారు గోపీచంద్. ప్రస్తుతం ఆయన శ్రీను వైట్ల దర్శకత్వంలో ఓ చిత్రంలో నటిస్తున్న విషయం తెలిసిందే. ఇటీవలే ఇటలీలో కీలకమైన షెడ్యూల్ పూర్తయింది. తనదైన శైలి వినోదం, మాస్ యాక్షన్ అంశాలతో దర్శకుడు శ్రీను వైట్ల ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. అయితే నేడు ఉగాది పండుగ సందర్భంగా మూవీ నుంచి అప్‌డేట్‌ను ఇచ్చారు మేకర్స్.

ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపిన చిత్రబృందం ఈ మూవీ నుంచి ఫస్ట్ స్ట్రైక్‌ను ఏప్రిల్ 11న రంజాన్ కానుకగా విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఇక తాజా సమాచారం ప్రకారం ఈ చిత్రానికి 'విశ్వం' అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నట్లు తెలుస్తుంది. దర్శకుడు శ్రీనువైట్లకు రెండక్షరాల టైటిల్స్ సెంటిమెంట్ కావడంతో ఇదే టైటిల్‌ను ఖరారు చేయొచ్చని అంటున్నారు. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ చిత్రాన్ని లీడింగ్ బ్యానర్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీతో కలిసి చిత్రాలయం స్టూడియోస్ బ్యానర్‌పై వేణు దొండెపూరి నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి గోపీమోహన్ స్క్రీన్ ప్లే సమకూరుస్తుండగా.. చేతన్ భరద్వాజ్ సంగీతం అందిస్తున్నాడు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**